జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 16 సంచిక 156 విశాఖపట్నం గురువారం 01 ఫిబ్రవరి 2024 8 పేజీలు వెల : 5.00




## మెగా డీఎస్సీకి ఏపీ గ్రీన్ సిగ్నల్

- 6 వేల పోస్టుల భర్తీకి ఓకే
- పవర్ ప్రాజెక్టుల్లో 22 వేల కోట్ల పెట్టుబడి
- కేబినేట్ ఆమోదం




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి :

ఎన్నికల మేఘం తరుముతున్న వేళ.. ఏపీ సర్కారు నిరుద్యోగ టీచర్లకు ఉద్యోగ వరం ప్రకటించింది. ఉద్యోగాల కోసం ఎదురుతెన్నులు చూస్తున్న నిరుద్యోగ టీచర్లకు శుభవార్తను ప్రకటించింది. సుమారు 6 వేల పోస్టులను భర్తీ చేయాలని కేబినేట్ నిర్ణయం తీసుకుంది. డీఎస్సీ, మౌలికరంగంలో పెట్టుబడులు, పలు సంక్షేమ పథకాలపై బుధవారం ఆంధ్రప్రదేశ్ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోంది.. ఏపీ సచివాలయంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో పలు కీలక అంశాలకు పచ్చజెండా ఊపారు.. కేబినెట్‌లో డీఎస్సీ నిర్వహణ, నోటిఫికేషన్ జారీపై చర్చించారు.. సుమారు 6 వేల టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు ఆమోద ముద్ర వేసింది. వైఎస్సార్ చేయూత నాలుగో విడతకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఫిబ్రవరి నెలలో వైఎస్సార్ చేయూత నిధులు విడుదలకు ఆమోదం తెలిపింది.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు 5 వేల కోట్ల మేర నిధుల విడుదలకు ఆమోద ముద్ర వేసింది.. ఇక, ఎస్ఐపీబీ ఆమోదించిన తీర్మానాలను గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఇక, ఇంధన రంగంలో రూ. 22 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు కూడా పచ్చజెండా ఊపింది. ఇంధన రంగంలో 22,302 కోట్ల పెట్టుబడులతో ప్రత్యక్షంగా 5,300 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.. 3350 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ కు ఆమోదం లభించింది.. దాదాపు రూ.12,065 కోట్ల పెట్టుబడి పెట్టనున్న జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనున్నారు.. ఆగ్వాగ్రీన్ ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.. 4 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది.. ఇక, ఎక్రోన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 1350 కోట్లు పెట్టుబడి ప్రతిపాదనకు కేబినెట్ పచ్చజెండా ఊపింది.

## కళ్ల ముందే అరాచకం..

### డీజీపీ వీఆర్ఎస్ కు చంద్రబాబు డిమాండ్



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి :ఏపీలో పాలనా వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమై.. ఊరూరా జగన్ గూండా రాజ్ మాత్రమే నడుస్తోందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. ఒకప్పుడు దేశం కీర్తించిన రాష్ట్ర పోలీసు శాఖ కళ్ల ముందే పతనం అవుతుంటే కట్టడి చేయలేని డీజీపీ తక్షణమే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలన్నారు. కిందిస్థాయి అధికారులు తప్పు చేస్తే సరిదిద్దాల్సిన జిల్లా ఎస్పీలు.. అరాచకాలకు కొమ్ముకాస్తున్నారని దుయ్యబట్టారు. చట్టాన్ని అమలు చేయలేని ఆయా జిల్లాల ఎస్పీలు ఖాకీ యూనిఫాం తీసేసి వైకాపా జెండానే యూనిఫాంగా కుట్టించుకోవాలన్నారు. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్న అధికారులు చట్టానికి కట్టుబడి పనిచేయాలని హితవు పలికారు. తప్పు చేసిన అధికారులను న్యాయస్థానాలు తప్పక శిక్షిస్తాయని చంద్రబాబు పేర్కొన్నారు.. మార్టూరులో మారణాయుధాలతో మైనింగ్ తనిఖీలు, క్రోసూరులో రౌడీ మూకల విధ్వంసానికి పోలీసుల సహకారం పూర్తిగా గాడితప్పిన పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. ఈ మేరకు చంద్రబాబు నాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు. మార్టూరులో మారణాయుధాలతో గ్రానైట్ పరిశ్రమల్లో తనిఖీల పేరిట చేసిన అరాచకం వ్యవస్థల విధ్వంసం కాదా ? అని దుయ్యబట్టారు. మైనింగ్ శాఖలో ఒక ఏడీ స్థాయి అధికారి రౌడీలతో తనిఖీలకు వచ్చిన ఘటన రాష్ట్రంలో గూండా రాజ్‌కు ఉదాహరణగా నిలుస్తోందని.. ప్రశ్నించిన వారిపైనే కేసులు పెట్టి అరెస్టు చేసినందుకు సిగ్గుపడాలన్నారు. క్రోసూరులో ఎమ్మెల్యే కుమారుడు వందల మందితో ప్రజల ఆస్తులపై దాడికి దిగితే చర్యలు తీసుకోకపోగా.. పోలీసులు సహకరించారని చంద్రబాబు ఆరోపించారు.




## ఫిబ్రవరి 5నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు




అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 7 వరకు సమావేశాలు నిర్వహించాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. 5న గవర్నర్ ప్రసంగంతో పాటు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. 6, 7 తేదీల్లో బడ్జెట్‌పై చర్చతో పాటు వివిధ సవరణ బిల్లులను సభ ముందు ఉంచే అవకాశముంది.

## ఏపీలో రాజకీయ పార్టీల స్లోగన్లు రెడీ..

### సిద్ధం.. సంసిద్ధం.. మేమూ సిద్ధమే.. అంటూ జనాల్లోకి ప్రధాన పార్టీలు

అమరావతి: ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్దీ రాజకీయం రంజుగా మారుతోంది. ఎన్నికలకు శంఖారావం పూరించిన పాలక ప్రతిపక్షాలు.. రాష్ట్రాన్ని ఎన్నికల మూడ్‌లోకి తీసుకెళ్లాయి. సిద్ధం, మేం సిద్ధం అంటూ కొత్త కొత్త స్లోగన్స్ ఇస్తూ రాజకీయంగా మరింత వేడిని రగులుస్తున్నాయి. మరి, ఈ కొత్త నినాదాల ప్రభావం ఏపీ రాజకీయాలపై ఎలా ఉండబోతోందన్నదే ఆసక్తి రేపుతోంది. ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు నినాదాల ట్రెండు నడుస్తోంది. ఒకరికి మించి ఒకరు అన్నట్టుగా రాజకీయంగా కొత్త స్లోగన్‌ను అందుకుంటున్న ప్రధాన పార్టీలు.. సరికొత్త చర్చకు తెరలేపుతున్నాయి. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో ఈ నినాదాలే ఇప్పుడు ప్రచారాస్త్రాలుగా మారేలా కనిపిస్తున్నాయి. 'సిద్ధం' అంటూ.. భీమిలిలో నిర్వహించిన బహిరంగ సభతో ఎన్నికల శంఖారావం పూరించిన ఏపీ ముఖ్యమంత్రి జగన్ పార్టీ క్యాడర్‌లో జోష్ నింపే ప్రయత్నం చేశారు. మరో 2 నెలల్లో ఎన్నికలు జరగనుండటంతో సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. వైసీపీ సిద్ధం అంటుంటే ప్రతిపక్ష పార్టీలు కూడా తామూ సిద్ధమే.. అంటూ సవాల్ విసురుతున్నాయి. యుద్ధానికి మేమూ సిద్ధమే అంటోంది జనసేన. తాజాగా, విజయవాడ సెంటర్లలో వైసీపీ పోస్టర్లకు పోటీగా పవన్ బొమ్మతో మేమూ సిద్ధం అంటూ బ్యానర్ ఏర్పాటు చేయడంతో ఒక్కసారిగా హీటు పెరిగింది. అధికార పార్టీ సిద్ధం సభపై.. కౌంటర్ల మీద కౌంటర్లు వేస్తున్న ప్రతిపక్షనేత చంద్రబాబు జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు కూడా సిద్ధమని విమర్శించారు. అంతేకాదు, సంసిద్ధం అంటూ కొత్త స్లోగన్‌ను అందుకుంది టీడీపీ. సంసిద్ధం పేరిట చంద్రబాబు ఫొటోతో ఉన్న పోస్టర్లు.. ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. మేము కూడా తక్కువేమీ కాదంటూ ఆల్ తెలుగు ప్రజా పార్టీ కూడా పోటీకి సమాయత్తమవుతుంది. ఈ నయా స్లోగన్ వార్.. రాజకీయంగా రచ్చరేపుతున్నా వచ్చే ఎన్నికల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందా? అనే ఆసక్తి ఏర్పడింది. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే పరిస్థితి ఇలా ఉందంటే.. ముమ్ముందు ఈ పొలిటికల్ హీట్ ఎలా ఉంటుందోనన్న చర్చ మొదలైందిప్పుడు.

## ఇక నో యూటర్న్..

### ఎప్పటికీ ఎన్డీయే కూటమిలోనే కొనసాగుతా : నితీష్ కుమార్



బీహార్ : ఇక ఎప్పటికీ ఎన్డీయే కూటమిలో కొనసాగుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని బిహార్ సీఎం నితీష్ కుమార్ బుధవారం పేర్కొన్నారు. మహాకూటమి నుంచి బయటపడి బీజేపీ మద్దతుతో బిహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం నితీష్ కుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు. విపక్ష కూటమికి మరో పేరు ఎంచుకోవాలని తాను కోరినా ఇండియా పేరును ఖరారు చేశారని నితీష్ ఆరోపించారు. ఇప్పటివరకూ లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీ ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని వారు నిర్ణయించుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. దీంతో తాను విపక్ష కూటమిని వీడి గతంలో తన ప్రయాణం సాగించిన వారి పక్షానికి చేరుకున్నానని, ఇక ఇప్పటినుంచి ఎన్డీయే కూటమిలోనే ఎప్పటికీ కొనసాగుతామని స్పష్టం చేశారు.



## ఇంటర్ నేషనల్ వండర్‌బుక్క్ ఆఫ్ రికార్డ్సులో విశ్వభారతి విద్యార్థి



గుడివాడ : ఇంటర్ నేషనల్ వండర్‌బుక్క్ ఆఫ్ రికార్డ్సులో విశ్వభారతి విద్యార్థి మాజేటి వాగ్మిశ్రీ స్థానం సాధించడం గొప్ప విషయమాని పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అన్నారు. బుధవారం స్థానిక విశ్వభారతిలో విదార్థిని అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇటివల హైదరబాద్‌లో ఇటివల శ్రీఅష్టలక్షి దేవలయంలో కూచిపూడి కళాకారులు శివ పంచాక్షరిని ప్రదర్శించారు. అందులో తమ పాఠశాల విద్యార్థి ఈ మాజేటి వాగ్మిశ్రీ ఇంటర్ నేషనల్ వండర్‌బుక్క్‌లో స్థానం సాధించినట్లు గొప్ప విషయమన్నారు. అనతరం విద్యార్థిని పలువురు అభినందించారు.

## పవన్ ఆశయాలను కొనసాగించడమే మన లక్ష్యం : బొర్ర



సత్తనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: జనసేనని పవన్ కళ్యాణ్ ఆశయాలకు, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి జనసైనికుడు, వీర మహిళ పనిచేయాలని జనసేన సత్తెనపల్లి సమన్వయకర్త బొర్ర వెంకట అప్పారావు అన్నారు.సత్తెనపల్లి పట్టణం జనసేన కార్యాలయంలో జరిగే నియోజకవర్గ విస్తృత స్థాయి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఏది చెప్పిన చేయటానికి ప్రతి జనసైనికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పోత్తయిన మరేదైనా అంశమైన ఆయన అడుగుజాడల్లో నడవాలని, అనుసరించాలని హితవు పలికారు.జనసేన పార్టీ ఒక కులాలు మతానికో వర్గానికి సంబంధించింది కాదని, బడుగు బలహీన వర్గాలు ముస్లింలు ఎస్సీ ఎస్టీల తరుపున ప్రశ్నించే గొంతుక అవుతుందన్నారు. ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని పవన్ కళ్యాణ్ ఉంటుందన్నారు. గ్రామ గ్రామానికి పవన్ కళ్యాణ్ కార్యాచరణను వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలన్నారు.ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న అన్ని వర్గాల వారు అన్ని మతాలవారు, అన్ని ప్రాంతాలవారు విశ్వసించాలి అన్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా చేయటమే లక్ష్యంగా ప్రతి జన సైనికుడు పరిచయాలన్నారు.ఈ సమావేశం అనంతరం బృగుబండ అధ్యక్షులుగా గుంజి నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఇంకొల్లు గురువిష్ణు నియామక పత్రాలను అందజేశారు.జనసేన కార్యకర్త రఫీ పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు బొర్రా.ఈ సమావేశంలోఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, మున్సిపల్ కౌన్సిలర్ రంగశెట్టి సుమన్,ముప్పాళ్ళ మండల ప్రెసిడెంట్ సిరిగిరి పవన్ కుమార్, రూరల్ మండల్ ప్రెసిడెంట్ నాదెండ్ల నాగేశ్వరరావు, రాజుపాలెం మండలం ప్రెసిడెంట్ తోట నరసయ్య, నకరికల్లు మండల ప్రెసిడెంట్ తాడువాయి లక్ష్మి, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు భక్తుల కేశవ, జనసైనికులు దార్ల శ్రీనివాస్, అంపిరాయన్ రాజశేఖర్, సీనియర్ కాపు సంఘ నాయకులు కడియం అంకమ్మరావు, వీర మహిళలు గట్టు శ్రీదేవి నామాల పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# నమ్మి అప్పారావు యాదవ్ కు ఇండియా జాతీయ అవార్డు...



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): సామాజిక, స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్న నమ్మి అప్పారావు యాదవ్ కు ఇండియా జాతీయ అవార్డు ను స్ఫూర్తి సర్వీస్ సోసైటి ఇండియా వారు అందజేశారు. హైదరాబాద్ నగరం లోని ఆర్టిసి క్రాస్ రోడ్డు దగ్గర గల సిటీ కల్చరల్ సెంటర్ లో స్ఫూర్తిసర్వీస్ సోసైటి ఇండియా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన చేస్తున్న వివిధ సామాజిక స్వచ్ఛంద సేవాకార్యక్రమాలను గుర్తించి హానరరీ డాక్టరేట్ అవార్డును, భారత్ జాతీయ అవార్డులను ప్రధానం చేశారు. బహుజన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషికి గాను,నమ్మి అప్పారావు యాదవ్ సేవలను గుర్తించి ఈ అవార్డునుఅందజేసిన ఓసిసిఐ న్యూఢిల్లీ సంస్థ చీఫ్ అడ్వైజర్ నరసింహారావు, స్ఫూర్తి సంస్థ నిర్వాహకుడు, అధ్యక్షుడు ఆకుల రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురువారం ఉదయం నుండే కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ

### జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు సరఫరా చేసే నిత్యవసర సరుకులు పంపిణీ ఫిబ్రవరి ఒకటో తేదీ గురువారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ తెలిపారు.మొబైల్ డిస్పర్సింగ్ యూనిట్ ( ఎండియు)ద్వారా ఆపరేటర్లు గురువారం నుండి ప్రతిరోజు ఉదయం 7 గంటలకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం, బియ్యం, పంచదార వంటి నిత్యవసర సరుకులను ఫిబ్రవరి ఒకటో తేదీ గురువారం నుండి 17 తేదీ వరకు కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేసేలా ఆదేశించామన్నారు. విటమిన్ ఏ, పోలిక్ యాసిడ్, విటమిన్ బి12, ఐరన్ కలిపిన పోషక విలువలతో కూడిన బియ్యాన్ని పంపిణీ చేయుచున్నందున కార్డుదారులు ఆ బియ్యాన్ని వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితోపాటు పట్టణంలోని కార్డుదారులకు పోషక విలువలతో కూడిన చిక్కి గోధుమ పిండిని కేజీ 16 రూపాయలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని కార్డుదారులు ప్రభుత్వం సరఫరా చేసే పోషక విలువల పోర్టి ఫైడ్ బియ్యం, గోధుమ పిండిలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లాలోని కార్డుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.చౌక ధరదుకాణాల డీలర్లు ఎండియు ఆపరేటర్ల ద్వారా గురువారం ఉదయం నుండి సరుకుల పంపిణీ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.నిత్యావసర సరుకుల పంపిణీలో ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు ఫోన్ చేయవచ్చునని జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వైసిపి పాలనలో చేతివృత్తుదారులకు అన్యాయం - టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల



గుడివాడ : వైసిపి ప్రభుత్వ పాలనలో చేతివృత్తుదాలు దారుణంగా నష్టపోయారని గుడివాడ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం స్థానిక శ్రీనివాస సెంటర్లు పట్టణ స్వర్ణకారుల సంఘం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిధులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లతో పాటు వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాం అడ్డగోలు నిబంధనలు పెట్టి, వారి అందించే ప్రోత్సాహకాలను ఎత్తివేయడంతో అనేక వృత్తులు కనుమరుగవుతున్నాయాన్నారు. టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో స్వర్ణకారులపై ఉన్న అడ్డగోలు నిబంధనలు ఎత్తేవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ అధ్యక్షుడు కోట నూకరాజు, ప్రధాన కార్యదర్శి మందనపు మోహనబ్రహ్మజీ, గోల్డ్ స్మిత్ యూనియన్ నాయకులు వేముల శ్రీను, మౌళి, దుర్గాప్రసాద్, గోపి, విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు భవిరి శంకర్నాథ్, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు సయ్యద్ మున్వర్, మహమ్మద్ రఫీ, తదితరులు, పాల్గొన్నారు.

## విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఏటిపిపి తరపున నమ్మి కిరణ్ కమార్ పోటీ



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆవిర్భవించింది. ఈ పార్టీకి సంబంధించి పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కటికల శివభాగ్యారావు ఆదేశాల ప్రకారం ఆల్ తెలుగు ప్రజా పార్టీ సిడబ్ల్యుసి మెంబర్ నేరెళ్ల కోటేశ్వరరావు విజయవాడ సెంట్రల్అసెంబ్లీ అభ్యర్థిగా, నమ్మి కిరణ్ కుమార్ యాదవ్ ను ప్రకటించారు. ఈయన 10 ఆశయాలు, 9 ప్రగతి వరాలు, 12 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న ఎన్నికలలో పార్టీ విజయానికి దోహదపడగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ఫారెస్ట్ రిజర్వ్ అక్రమ మైనింగ్ తవ్వకాలను ఆపాలి:పిల్లి సురేంద్ర బాబు మాజీ సైనికులు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: గత మూడు సంవత్సరాల నుండి ఫారెస్ట్ రిజర్వ్ లో అక్రమ మైనింగ్ తవ్వకాలు చేస్తున్నారని మాజీ సైనికులు పిల్లి సురేంద్రబాబు అన్నారు. విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలు నుండి ఫారెస్ట్ రిజర్వులో అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయని ఈ విషయాన్ని మైలవరం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లానని ఆయన నాకు తెలియదనే సమాధానం చెప్పారని తెలిపారు. . ఎమ్మెల్యే కి తెలియకుండా మరి ఎవరికి తెలుసు అని మనం చెప్పారని ఆయన అన్నారు . రాష్ట్రంలో ప్రజలందరికీ తెలుసు ఇక్కడ అవినీతి జరుగుతుందని మరి ఎవరు ప్రశ్నించారు ఎందుకని అని వారు ప్రశ్నిస్తున్నారు. మాకు అనేక బెదిరింపులు వస్తున్నాయి మాకు ఏమి జరిగినా రాష్ట్ర ముఖ్యమంత్రి దే బాధ్యత అని అన్నారు అన్నారు. ఒక్క కొత్తూరు తాడేపల్లి మైనింగ్ లోనే 5వేల కోట్లు వస్తుంటే రాష్ట్రము మొత్తం మీద ఎంత అక్రమ ఆర్జన చేస్తున్నారు . తరువాత జిల్లా కలెక్టర్ సిపిని కలిసి వినతిపత్రం అందిస్తామన్నారు. వెంటనే దీనిపై ఒక జాయింట్ యాక్షన్ కమిటీ వెయ్యాలి కేసు అప్పగించాలని డిమాండ్ చేశారు.

## క్రీడల్లో ప్రాతినిధ్యం పెంచేందుకే ఆడుదాం ఆంధ్ర: ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం, జనవరి 31 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే క్రీడల్లో రాష్ట్ర ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా ఆడుదాం ఆంధ్ర పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక ఎస్.ఆర్.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ రామచంద్రరెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో చిన్న దేశాలైన చైనా, జపాన్ వంటివి బంగారు పతకాలు సాధిస్తున్నాయని, క్రీడల్లో ఆంధ్రా ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా ముఖ్యమంత్రి ఆలోచనచేసి ఆడుదాం ఆంధ్ర ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. విద్య తోపాటు క్రీడలకు కూడా ప్రోత్సాహకాన్ని అందించడమే లక్ష్యం అన్నారు. జిల్లాలో డిసెంబర్ 26, 2023 నుండి జనవరి 2 వరకు గ్రామ, వార్డు, మండల, నియోజకవర్గ స్థాయిలలో నిర్వహించిన పోటీలలో 5,350 టీములు పోటీ పడటం జరిగిందని ఆయా టీములలో గెలుపొందిన జట్లను ఎంపికచేసి జిల్లా పోటీలకు సిద్ధం చేయడం జరిగిం దని అన్నారు ప్రస్తుతం క్రీడా మైదానాలు కనుమరుగవు తున్న దశలో క్రీడలకు పూర్వవైభవం తేవాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. క్రీడల వలన మానసిక ఆనందంతో పాటు హార్మోన్ల బ్యాలెన్స్ జరిగి చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థానాలకు చేరుకోగలరన్నారు. జాతీయ క్రీడలలో ప్రాతినిధ్యం వహించడం ద్వారా పేరు ప్రఖ్యాతలను, మంచి ఉద్యోగాలను కూడా పొందవచ్చని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో బాగా ఆడి రాష్ట్రంలో జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా యువతలో మంచి క్రీడా స్ఫూర్తిని నింపాలనేదే లక్ష్యం అన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 535 సచివాల యాల పరిధిలో ఐదు క్రీడాంశాలకు సంబంధించి మహిళలు, పురుషులు పోటీపడి జిల్లా స్థాయికి అర్హత సాధించాయని గెలుపొందిన 5 టీములు విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పోటీ పడనున్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డియల్డివో ఏవి అప్పారావు, తహశీల్దారు వై రవికుమార్, మునిసిపల్ కమీషనరు యం శ్యామల, యస్ఆర్ కెఆర్ ఇంజనీరింగు కళాశాల డైరెక్టరు డా.యం జగపతిరాజు, డియన్ఆర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంటు గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు), ఏయంసి చైర్మన్ కోటిపల్లి బాబు, యంపిపి పేరిచర్ల విజయ నరసింహ రాజు, డియస్డివో యం రాజేష్, పిడి పిఇటి అసోసియేషన్ సెక్రటరీ యం డి కుదుష్, యస్ జియఫ్ సెక్రెటరీ పియస్ యన్ మల్లేశ్వరరావు, చీఫ్ కోచ్ డా.యం దుర్గారావు, నాయకులు తోట భోగయ్య, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, వార్డు, గ్రామ సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పర్యావరణ వ్యవస్థతో కూడిన మొబైల్ ఫోన్ తయారీ వ్యవస్థను బలోపేతం చేసే చర్యపై ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి ధన్యవాదాలు": అశ్విని వైష్ణవ్



హైదరాబాద్ జనవరి 31 ప్రజాపాలన ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం కస్టమ్ డ్యూటీలలో నోటిఫికేషన్ ద్వారా 3 కేటగిరీలలో మార్పులను ప్రవేశపెట్టింది. మొబైల్ ఫోన్‌ల తయారీలో ఉపయోగించే వస్తువులకు వర్తించే అవశేష వర్గం/ఇతరులపై విధించే కస్టమ్స్ సుంకం 15% నుండి 10% వరకు తగ్గించబడింది. మొబైల్ ఫోన్‌ల తయారీలో ఉపయోగించే అనేక వస్తువులు గతంలో "ఇతరము లు"గా పరిగణించబడి, 15% వసూలు చేయబడు తున్నాయి, ప్రస్తుతం 10% ఛార్జ్ చేయబడు తుంది. ఉదాహరణలు :బ్యాటరీకవ ర్, ఫ్రంట్ కవర్, మిడిల్ కవర్, మెయిన్ లెన్స్, బ్యాక్ కవర్, జి. ఎస్.ఎమ్ యాంటెన్నా, పీయూ కేస్, సీలింగ్ రబ్బరు పట్టీ, సిమ్ సాకెట్, స్క్రూ, మరియు ప్లాస్టిక్స్ మెటల్ కు సంబందించిన ఇతర యాంత్రిక వస్తువులు.చేయబడిన మార్పులు :ఈ నోటిఫికేషన్‌ల ద్వారా ప్రవేశపెట్టబడిన మార్పులు 3 కేటగిరీలుగా ఉంటాయి: రెసిడ్యూరీ కేటగిరీ/ఇతర వాటిపై విధించే కస్టమ్స్ డ్యూటీ 15% నుంచి 10%కి తగ్గించబడింది. మొబైల్ ఫోన్‌ల తయారీలో ఉపయోగించే అనేక వస్తువులు గతంలో "ఇతరములు"గా పరిగణించబడుతున్నాయి మరియు 15% వసూలు చేయబడితే ప్రస్తుతం 10% వసూలు చేయబడుతుంది. ఉదాహరణలు:బ్యాటరీ కవర్ ముందు కవర్ మధ్య కవర్ ప్రధాన లెన్స్ వెనుక కవర్ జి. ఎస్. ఎమ్ యాంటెన్నా పీయూ కేస్ను సీలింగ్ రబ్బరు పట్టీ సిమ్ సాకెట్ స్క్రూ లోహం మరియు ప్లాస్టిక్ కలిగిన



ఇతర యాంత్రిక వస్తువులు ఈ నోటిఫికేషన్‌లలో ప్రత్యేకంగా జాబితాలో చేర్చబడిన వస్తువుల తయారీలో ఉపయోగించే ఇన్‌పుట్‌లు లేదా భాగాలపై కస్టమ్స్ సుంకం శూన్యంకి తగ్గించబడింది.మొబైల్ పరిశ్రమ కోసం కస్టమ్ డ్యూటీలను తగ్గించే ప్రభుత్వ చర్యలను మొబైల్ పరిశ్రమ స్వాగతించింది. ఎగుమతి-నేతృత్వంలోని వృద్ధికి, విధాన స్థిరత్వాన్ని నిర్ధారించడానికి మరియు తయారీలో పోటీతత్వాన్ని పరిష్కరించేందుకు ఈ సవరణ ముఖ్యమైన విధాన మార్పు. ఈ మార్పు భారతదేశంలో మొబైల్ ఫోన్ తయారీ పరిశ్రమకు కీలక విజయం.ఈ సందర్భంగా ఐసీఈఏ ఛైర్మన్ పంకజ్ మొహిం ంద్రూ మాట్లాడు తూ, " ఇది భారతదేశంలో మొబైల్ తయారీని పోటీగా మార్చ డానికి ప్రభుత్వం చేసిన కీలకమైన మరియు స్వాగతించతగ్గ విధాన. భార త్‌ను ఎలక్ట్రాని క్స్ తయారీ మరియు ఎగుమతులకు గ్లోబల్ కేంద్రంగా మార్చడానికి స్కేల్‌ను నిర్మించడం, తక్కువ ఇన్‌పుట్ టారిఫ్‌లపై స్వారీ చేయడం కీలకం. ఈ విధాన మార్పుకి మొబైల్ ఫోన్ పరిశ్రమ ప్రధాన మంత్రి కార్యాలయంనకు, ఆర్థిక మంత్రిత్వ శాఖకు మరియు ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలకు హృదయపూర్వక అభినందనలు తెలి యజేస్తుంది"ఈ సందర్భంగా "మొబైల్‌ఫోన్‌లు మరియు మెకానిక్స్ మరియు డై-కట్ భాగాలపై 10% వరకు బి. సీ. డి సర్దుబాటు మరియు మెకానిక్స్ ఇన్‌పుట్‌లపై 0% ఎగుమతి-నేతృత్వంలోని వృద్ధి మరియు పోటీతత్వం వైపు ప్రభుత్వ విధాన ధోరణిలో ఒక నమూనా మార్పును సూచిస్తుంది." అని శ్రీ మోహింద్రూ వ్యాఖ్యానించారు

## టేకులగూడెం లో భారీ కూంబింగ్

సుక్మా ప్రజాపాలన ప్రతినిధి : సుక్మా–బీజాపూర్ సరిహద్దు టేకులగూడెం అటవీ ప్రాంతం లో భద్రతాదళాలు భారీ ఎత్తున గాలింపు లు చేపట్టాయి. బుధవారం పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు జవాన్లు మృతి చెందారు. 14 మంది జవాన్లకు గాయాలు అయ్యాయి. డీఆర్జీ, కోబ్రా దళాలు టేకులగూడెం సమీపంలోని జోనగూడ–అలిగూడ అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా ఘటన చోటు చేసుకుంది. ఎన్కౌంటర్లో ముగ్గురు జవాన్లు మృతి చెందగా గాయాలపాలైన జవాన్లను హెలికాప్టర్ ద్వారా రాయపూర్ తరలించారు. భద్రతా బలగాల కోసం బుధవారం టేకులగూడెంలో కొత్త క్యాంపును ప్రారంభించారు. 2021 వ సంవత్సరంలో ఇదే ప్రాంతంలో మావోయిస్టుల మెరుపు దాడిలో 23 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు.

## జాతీయ వైద్య రత్న అవార్డుకు ఎంపికైన ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ : శరణ్య యాదవ్

కమాన్ పూర్ ప్రజాపాలన ప్రతినిధి : వైద్యరత్న నేషనల్ అవార్డు– 2024 సంవత్సరముకు గాను రామగిరి మండలం,కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య,యోగ నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ ప్రకటించడం జరిగింది. అవార్డ్ సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ఎంపిక పత్రాన్ని హైదరాబాదులోని జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉంటూ సేవారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు ఈ అవార్డ్ కు ఎంపిక చేయడం జరిగిందని అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందు తీసుకోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏటా ఉద్యమకారులు, సంఘ సేవకులు ,రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు అవార్డు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవార్డును ఫిబ్రవరి 11వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఆతీ. శరణ్య యాదవ్ కు నేషనల్ జాతీయ వైద్యరత్న అవార్డును అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సౌత్ ఇండియాలోని అన్ని రాష్ట్రాల నుండి దాదాపు 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్ రాష్ట్ర అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ బాధ వెంకటేశం పాల్గొన్నారు.

## రాజబాపయ్య చౌక్ వద్ద ఉద్రిక్తత

గుడివాడ ప్రజాపాలన ప్రతినిధి : గుడివాడ రాజబాపయ్య చౌక్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ నేతలు అక్కడ – 'సై' పేరుతో ఉదయం ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. వాటిని తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది వచ్చారు. విషయం తెలుసుకుని ఘటనాస్థలికి టీడీపీ, జనసేన నాయకులు వెళ్లారు. టీడీపీ శ్రేణులు రావడంతో మున్సిపల్ సిబ్బంది అక్కడి నుంచి వెళ్లిపోయారు. తరువాత టీడీపీ, జనసేన నాయకులు ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి బయలుదేరారు. గుడివాడ నెహ్రూ చౌక్ సెంటర్లో ర్యాలీని డీఎస్పీ శ్రీకాంత్ అడ్డుకున్నారు. డీఎస్పీ, టీడీపీ–జనసేన నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది.

## నాటు సారా తయారీ ప్రాంతాలపై దాడులు:



బాపట్ల జిల్లా జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి : నిజాంపట్నం, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో నగరం స్టేషన్ పరిధిలోగల నిజాంపట్నం మండలం అదవల గ్రామంలో మంగళవారం సబ్ సీఐ ఆర్ యు వి ఎస్ ప్రసాద్ తన సిబ్బందితో దాడులు నిర్వహించగా అదవల గ్రామంలోని రొయ్యల హేచరీ వెనుక ఉన్న మడ అడవుల ప్రాంతంలో నాటు సారా కి తయారుచేసిన 500 లీటర్ల బెల్లం ఊటరు కనుగొన్నట్లు సిఐ తెలిపారు. ఆ బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. ఈ దాడులలో ఎస్ ఈ బి ఇన్స్పెక్టర్ శ్రీమతి ఏ శేషమ్మ, సిబ్బంది ఉన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన సుబ్బారావు ఎంపీపీ



వీరులపాడు జనవరి 31 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని జయంతి గ్రామంలో ఎల్ ఎఫ్ ఎల్ హె చ్ యంగా బాధితుల నిర్వహించిన సుబ్బారావు మా స్టారు నేడు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ఆయనను విద్యాశాఖ అధికారులు ఎంపీపీ ఘనంగా స న్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కోటేరు లక్ష్మి మాట్లాడుతూ, సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో కొ నసాగి ఎంతోమంది విద్యార్థులకు వారి భావి భవిష్య త్తుకు బాటలు వేసిన సుబ్బారావుఅభినందనీయుడ ని తెలిపారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని ని రంతరం వారు నేర్చుకుంటూ విద్యార్థిని విద్యార్థులకు బోధించే మహోన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తిని అటువంటి వృత్తికి వన్నెతెచ్చిన సుబ్బారావు నేటి ఉ పాధ్యాయుని ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్. ఈ ఓ లసంఘం అధ్యక్షుడుఆదూరి .వెంకటరత్నం ,మండల విద్యాశాఖాధికారులు ,గ్రామ సర్పంచ్ ,ఎంపీటీసీ, సొ సైటీ అధ్యక్షులు, ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు త దితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ నిధులు జగన్ కాజేసాడు: తెదేపా నాయకులు



గోకవరం ప్రజాపాలన జనవరి 31: జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిననాటి నుండి కార్పొరేషన్ లను పూర్తిగా నిర్వీర్యం చేశాడని, రాష్ట్ర బడ్జెట్లో వేలకోట్ల రూపాయలు వివిధ కార్పొరేషన్లకు కేటాయించడం జరిగిందని ఆ డబ్బులు ఏమయ్యాయో ప్రజలకు వివరించాలని గోకవరం టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు జగన్ ను ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా దక్కవలసిన నిధులను తన సొంత పథకాలకు వాడుకోవడం తప్పని టీడీపీ నాయకులు తెలిపారు. పేద ప్రజలకు జీవనోపాధి కొరకు రాజ్యాంగబద్ధంగా కార్పోరేషన్ నిధులు అందేవని త ద్వారా ఆటోలు, ఇన్నోవా కార్లు, జిరాక్స్ సెంటర్లు, టెంట్ హౌస్ లో, వ్యాన్లు,లారీలు, జెసిబి లు మరెన్నో సదుపాయాలు కార్పొరేషన్ ద్వారా అందేవని, జగన్మోహన్ రెడ్డి ఈ నిధులను ఏం చేశాడని ప్రజలకు తెలపాలని టిడిపి నాయకులు ప్రశ్నించారు. 67 బీసీ కార్పొరేషన్ లను ఏర్పాటు చేసిన జగన్మోహన్ రెడ్డి ఎంతమందికి కార్పొరేషన్ ద్వారా న్యాయం చేశాడో తెలపాలని, కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా లేకుండా చేసే బీసీ కార్పొరేషన్ లను అవమానించాడని నాయకులు అన్నారు. టిడిపి ప్రభుత్వంలో కాపులకు 2 వేల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడమే కాకుండా ఓసి కార్పొరేషన్ ద్వారా అనేక లోన్ లు ఇచ్చి వారికి జీవనోపాధి కల్పించడం జరిగిందని టిడిపి నాయకులు తెలిపారు. కాపులకు 5% రిజర్వేషన్ చంద్రబాబు నాయుడు కల్పిస్తే జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందే రిజర్వేషన్ అవసరం లేదని తేల్చేసాడని టిడిపి నాయకులు తెలిపారు. తన సొంత సామాజిక వర్గానికి తప్ప, ఇతర ఏ సామాజిక వర్గానికి కూడా జగన్మోహన్ రెడ్డి న్యాయం చేయలేదని టిడిపి నాయకులు అన్నారు. పేద వర్గాలకు చట్ట ప్రకారం చదవవలసిన ఎస్సీ కార్పొరేషన్ నిధులను దారి మళ్లించడం సబబు కాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మొట్టికాయలు వేసినా జగన్మోహన్ రెడ్డి పట్టించుకున్న పాపానికి పోలేదని నాయకులు తెలిపారు. ఇదే విషయంపై సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందని,మండలంలో 2019 నుండి 2023 వరకు ఎంతమందికి ఎస్సీలకు బీసీలకు ఓసీలకు కార్పొరేషన్ లోన్ లు మంజూరు చేశారో తెలియపరచండని అర్జీ పెట్టుకోగా,గోకవరం మండలం లో 2019 నుండి 2023 వరకు ఎస్సీలకు గానీ, బీసీలకు కానీ,ఓసీలకు గానీ ఏ విధమైన లోన్లు మంజూరు చేయలేదని స్థానిక ఎండిఓ లికిత పూర్వకంగా ఇచ్చిన పత్రాన్ని పత్రికా ముఖంగా తెలపడం జరిగింది. ఇకనైనా జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీలు, నా బీసీలు, నా ఓసీలని మోసపూరిత మాటలు మానుకోవాలని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని టిడిపి నాయకులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఘాజింగం గాజింగం సత్తిబాబు,పాలూరి బోసు బాబు, గునుపే భరత్, పోసిన ప్రసాద్,చింతల రామకృష్ణ,, పాలాడి శ్రీను,అరిసెపు రాంబాబు, దోసపాటి చక్రధర్ చోడిశెట్టి గోపీనాథ్, చీకట్ల రాజు,గునుపే బీమరాజు.,కొల్లపు చంటి, రాపాక వీరబాబు,మెప్పెల్లి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేగేశన ఫౌండేషన్, రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4వ తేదీ ఉచిత మెగా వైద్య శిబిరం




బాపట్ల జిల్లా ప్రజపాలన జనవరి 31స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వేగేశన ఫౌండేషన్, రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా మెడికల్ క్యాంపు గోడ ప్రతులను వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ మరియు రమేష్ హాస్పిటల్ సిబ్బంది ఆవిష్కరించారు. డాక్టర్ రాయపాటి మమత మాట్లాడుతూవేగేశన ఫౌండేషన్, బాపట్ల వారి ఆధ్వర్యంలో , రమేష్ హాస్పిటల్ – గుంటూరు వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరముఫిబ్రవరి 4వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బాపట్లలోని టిడిపి ఆఫీస్ ప్రక్కన గల టౌన్ హాల్ నందు జరుగును ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు ఎల్.రామారావు నరములు మరియు వెన్నెముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్ కుమార్ (స్త్రీల మరియు ప్రసూతి గైనకాలజిస్ట్) వైద్య నిపుణులు డాక్టర్ భాను తేజ ఊపిరితిత్తులు మరియు శ్వాసకోశ వైద్య నిపుణులు డాక్టర్ బాల భాస్కర్ రావు బిపి, షుగర్ మరియు జనరల్ వైద్యనిపుణులు – డాక్టర్ సుభ గ్యాస్ మరియు లివర్ సమస్యల వైద్యనిపుణులు – డాక్టర్ లోకేష్ వైరస్ వ్యాధులకు సంబందించిన వైద్యనిపుణులు డాక్టర్ నీరేన్ పాల్గొని ఉచిత వైద్య సేవలు అందించెదరని తెలిపారు. ఈ శిబిరం నందు షుగర్ , బిపి పరీక్షలతోపాటు గుండె మరియు ఊపిరితిత్తులకు సంబంధించిన ఈసీజీ, పి ఎఫ్ టి మొదలగు పరీక్షలు ఉచితంగా చేయబడునుకావున ప్రజలందరూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ఈ సదవకాశాన్ని వినియోగించుకో వలసిందిగా కోరారు. వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ.వేగేశన ఫౌండేషన్ ద్వారా పలు సేవ కార్యక్రమాలు చేశాము వేగేశన ఫౌండేషన్ మరియు రమేష్ హాస్పిటల్ వారి సౌజన్యంతో జరుగుతున్న ఈ ఉచిత మెడికల్ క్యాంపు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు అవసరమైన వారికీ ఉచితంగా టెస్ట్ లు చేసి వారికీ ఉచితంగా మందులు అందజేస్తామన్నారు ఈ వైద్య శిబిరం నందు 7గురు ప్రముఖ వైద్య నిపుణులు వస్తున్నారుబాపట్ల నియోజకవర్గము లోని ప్రజలు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తీక్ రమేష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషారత్న సాఫల్య, తెలుగు భాష సేవారత్న పురస్కారాలు- ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘ అధ్యక్షులు పి. విజయ్ బాబు




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : గిడుగు రామ్మూర్తి ఆశయాలకు అనుగుణంగా వ్యవహారిక భాషకు పట్టం కడుతూ ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు సంఘం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సౌజన్యంతో పత్రికారంగంలో నిష్ణాతులైన కొందరిని తెలుగు భాష సేవారత్న పురష్కారాలతో సత్కరించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘ అధ్యక్షులు పి. విజయ్ బాబు తెలిపారు. తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు సంఘం (ఏపీఎన్ఆర్టీఎస్) కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘ అధ్యక్షులు పి. విజయ్ బాబు మాట్లాడుతూ పత్రికా రంగ రచయితలను సముచితంగా గౌరవించుకోవటంలో భాగంగా ఫిబ్రవరి 5న పత్రికా రచయితల ఆణిముత్యాలను ఘనంగా సత్కరించుకోనున్నట్లు చెప్పారు. పాలనావసరాల కోసం, భాషా సంస్కృతుల పరిపుష్టికి తెలుగు భాష, ప్రపంచీకరణ నేపథ్యంలో రేపటి తరం భవిత కోసం ఆంగ్ల భాష అన్న గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి భావాలకు అనుగుణంగా ఏపీ అధికార భాషా సంఘం కృషి చేస్తున్నదని విజయ్ బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రవాసాంధ్ర తెలుగు సంఘం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంల సౌజన్యంతో ఫిబ్రవరి 5న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆవరణలోని డైక్ మెన్ హాల్ లో తెలుగు భాష సేవారత్న పురస్కారాలు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు భాష సేవారత్న పురష్కారాల్లో భాగంగా 20 మందిని తెలుగు భాషారత్న జీవన సాఫల్య పురస్కారాలతో, పత్రికా రంగంలో మరికొంత మందిని కూడా తెలుగు భాష సేవారత్న పురస్కారాలతో సత్కరించనున్నామని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘ అధ్యక్షులు పి. విజయ్ బాబు వివరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు సంఘం(ఏపీఎన్ఆర్టీఎస్) ప్రెసిడెంట్ వెంకట్ ఎస్. మేడపాటి, సీఈవో పి. హేమలత రాణి, తెలుగు అధికార భాష సంఘ సభ్యులు జి. రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం ప్రజల పట్ల జవాబుదారీతనంతో ప ని చేస్తున్నాం: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



కంచికచర్ల జనవరి 31 ప్రజా పాలన ప్రతినిధిగండేపల్లి – గొట్టుముక్కల గ్రామాల్లో "గడపగడపకు– మన ప్రభు త్వం" కార్యక్రమం పూర్తి అవడంతో స్థానిక ప్రజాప్రతి నిధులు అధికారులతోఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూప్రజల పట్ల బాధ్య త, జవాబుదారితానంతో "గడపగడపకు" వెళ్తున్నాం. అన్నారు గత ప్రభుత్వంలో ఎన్నికలప్పుడు తప్పితే.. టీడీపీ ఎమ్మెల్యేలు ప్రజల గడపల దగ్గరకు వెళ్లిన పాపాన పోలేదన్నారుఎలాంటి వివక్షలేకుండా, అవినీ తికి తావు లేకుండా సంక్షేమ కార్యక్రమాలను అందరికీ అందిస్తున్నాం.. పథకాలకు బటన్ నొక్కి నేరుగా లబ్ధి దారుల ఖాతాల్లోకే పంపుతున్నాంసాంకేతిక కారణాల వలన పథకాలు అందని లబ్ధిదారుల వివరాలను గడ పగడపకు –మన ప్రభుత్వం ద్వారా క్షేత్రస్థాయిలో ఇం టింటికి వెళ్లి సేకరించాంవారికి ప్రభుత్వం ద్వారా లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదే శించామని తెలిపారుఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్ర తినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదిత రులు పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం



బాపట్ల జిల్లా ప్రజ పాలన జనవరి 31: స్థానిక కాపు కళ్యాణ మండపంలో కోమటి గుంట షేక్ అబ్దుల్ సత్తార్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి పాల్గొని బుధవారం ఆయన మాట్లాడుతూ ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే వ్యక్తిత్వం కలిగి వృత్తినే దైవంగా భావించి వ్యవసాయ శాఖలో గత 32 సంవత్సరాలుగా సేవలందించి, జిల్లాలోని రైతులకు అందుబాటులో ఉంటూ జిల్లాలోని రైతులకు సూచనలు,సలహాలు అందించి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి అడిషనల్ డైరెక్టర్ వినయ్ చందు, %జీ ాూ% లు కృపా దాస్, శ్రీధర్, విజయభారతి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మురళి, మూడు జిల్లాల( ప్రకాశం, గుంటూరు, పల్నాడు ) జిల్లా వ్యవసాయ అధికారులు, బాపట్ల జిల్లాలోని వ్యవసాయ సిబ్బంది, బాపట్ల జిల్లాలోని వివిధ శాఖల అధిపతులు, ఆర్డీవో కె. రవీంద్ర హాజరై ఘనంగా సత్కరించారు.

## అన్ని సదుపాయాలతో జగనన్న కాలనీలు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 31 ప్రజాపాలన ప్రతినిధిముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన నవరత్నాలలో పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా వత్సవాయి మండలం, దబ్బకు పల్లి గ్రామం జగనన్న కాలనీ నందు 68 లక్షల రూపా యలతో 6 ట్రాన్స్ఫార్మ్ లు, 11 కేవీ లైన్,ఎల్టి లైన్, స్ట్రీ ట్ లైట్స్ ను రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను బటన్ నొక్కి ప్రారంభించారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగనన్న కా లనీ నందు అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చే స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని ధు లు నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే జగన్ ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

వత్సవాయి జనవరి 31 ప్రజా పాలన ప్రతినిధిమండ లపరిధిలో దబ్బకుపల్లి గ్రామం జగనన్న కాలనీ నందు సయ్యద్ ఖాసీం బాబు, గుర్రం శ్రీనివాసరావు, భట్టు వెంకటేశ్వర్లు, నూకల తిరుపతిరావుల నూతన గృ హప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసన సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పేదల సొం తింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న



కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిందన్నారు. త్వరితగతిన గృహాలు నిర్మించేందుకు అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. మన ముఖ్యమం త్రి జగన్మోహన్ రెడ్డిదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని వి ధంగా 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు అందించి ఆపై గృహాలను కూడా కల్పించడం ఒక సంచలనం అన్నా రుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్ర తినిధులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేపల్లి కృష్ణకి సంతాపంతెలిపిన ఎమ్మెల్యే మొండి తోక జగన్మోహన్ రావు పిల్లి జయరాజు

నందిగామ జనవరి 31 ప్రజా పాలన ప్రతినిధి విశ్రాంత ఉద్యోగి మెడికల్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘకాలం పనిచేసిన జిల్లేపల్లి కృష్ణ బుధవారం స్వర్గస్తులయ్యారు వీరి మృ తికి ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు విశ్రాంత ఉ ద్యోగ సంఘ నాయకులు పిల్లి జయరాజు పెసరమల్లి శేఖర్రావు ఏం వై దాసు తదితరులు సంతాపం తెలి యజేశారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 01, ఫిబ్రవరి 2024

# గద్దర్‌కు ఏది నిజమైన నివాళి?

ప్రస్తుతం గద్దర్ లేని సమాజాన్ని చూస్తున్నాం. ఆయన పాడిన పాటల సవ్వడి తప్ప, ఆయన అలికిడి కానరాని సమయం ఇది. ముఖ్యంగా మా తరం ఆయనను చూడగలిగింది. ఆయనతో కలిసి నడవగలిగింది. ఈ అవకాశం రేపటి తరాలకు కలుగబోదు. తెలంగాణ ఉద్యమంలో 'శాంతియాత్ర' పేరుతో ఊరూరా పాదయాత్ర చేసిన గద్దర్ పాదముద్రలు ఇంకా చెరిగిపోలేదు. జననాట్యమండలి నుండి ధూంధాం వేదికల దాకా అంతెత్తున ఎగిరి దునికిన ఆ పాటల మత్తడి ఆగిపోయింది. ఆయన లేడనే నిజం ఇంకా జీర్ణించుకోలేకుండానే ఉంది. అకస్మాత్తుగా ఆయన లేడనే విషయం గుర్తుకొచ్చినప్పుడల్లా గుండె బరువెక్కుతోంది. కనురెప్పల మీద కన్నీటి పొర ఒకటి కమ్ముకుంటున్నది. అది 2022. డిసెంబర్ నెల. 'పోటెత్తిన పాట' పుస్తక ఆవిష్కరణ సభ. గద్దరన్న చేసిన భావోద్వేగ ప్రసంగం ఇంకా కళ్లముందే మెదులుతూనే ఉంది. "తెలంగాణలో సాంస్కృతిక విప్లవం రావాలి. కవులు, కళాకారులు ప్రశ్నించేవైపు నిలబడాలి" అని ఒక పిలుపు ఇచ్చాడు. ఈ పిలుపు ఇచ్చే సమయానికి ఆయన వయసు ఏడు పదులు దాటింది. అంత వయసు వచ్చినా ఆయనలో అలసట, అలుపు లేదు. మరో ఉద్యమానికి సన్నద్ధం కావాలన్నంత చైతన్యం సిద్ధంగా ఉంది. సమాజ విముక్తి తప్ప, వ్యక్తిగత ఆశలు లేవు. బహుశా గద్దర్‌లో ఉండే ఈ పోరాటతత్వమే ఆయనను నిత్యచైతన్యశీలిగా మార్చింది. ఏ ప్రజాసమస్య వచ్చినా దాని మీద పాటలు అల్లిపాడడం, ప్రజలను ఆలోచింపజేయడం, దాన్ని పాలకుల దృష్టికి తీసుకెళ్లడానికి గల్లీ నుండి ఢిల్లీ దాకైనా ఫైట్ చేయడం ఆయన నిత్య కార్యచరణగా మారింది. అందుకే గద్దర్ అన్ని సమూహాలకు ఇష్టుడిగా మారాడు. ఇక ఆయన పాటలు ప్రజల మీద వేసిన ప్రభావాన్ని అంచనా వేయడానికి పలువురు పలురకాల ప్రయత్నాలు చేశారు. వర్గదృక్పథంతో చూసిన వాళ్లు కొందరు, ప్రాంతీయ స్పృహతో లెక్కగట్టినవారు ఇంకొందరు. ఇక అంబేడ్కరైట్ సిద్ధాంత భూమికతో బహుజన విముక్తి కోణంలో గద్దర్ చేసిన కృషిని వీక్షించినవారు మరికొందరు. ఇందరు ఇన్ని రకాలుగా చూసినా ఇంకా కొన్ని కోణాలు గద్దర్ పాటల్లో మిగిలే ఉంటాయి. అందుకే అది గద్దర్ పాట. ముఖ్యంగా ప్రజల భాషలో పాటలు అల్లి, ప్రజాసాహిత్యానికి మరింత గౌరవాన్ని తెచ్చిన కలం గద్దర్. లోతైన విషయాలను కూడా సులభతరంగా అర్థం చేయించగలిగిన శిల్పం గద్దర్ పాటల్లో ఉంది. అందుకే అవి జనం నోళ్లల్లో ఇంకా సజీవంగా ఉన్నాయి. ఈ రకమైన ఒరవడే తరువాత వచ్చిన ఉద్యమపాటలకు ఒక దారిని వేయగలిగింది. ఒక సందర్భంలో రాయలసీమ సీనియర్ రచయిత బండి నారాయణస్వామి కథలు రాయడం ఎలా? అనే క్లాస్ చెబుతూ... కథ రాయాలంటే ముందు గద్దర్ పాట వినండి. అందులో జీవితం ఎలా వర్ణించబడిందో చూడండి. ఆ ముగింపులో ప్రజలను ఎట్లా ఆలోచింపజేశాడో గుర్తించండి అన్నారు. కథలు రాసే రచయితలకు మోడల్‌గా గద్దర్ పాటను చూపడం అంటే ఆ పాట ఎంతగా ప్రజల జీవితానికి అద్దం పట్టిందో అర్థం చేసుకోవచ్చు. అట్లా ప్రజల జీవితానికి అంత దగ్గరగా పాటలు అల్లడం జననాట్యమండలి కాలాన కొనసాగిన ఒక ట్రెండ్ అనే చెప్పాలి. గ్రామీణ భారతంలోని సమాజ స్థితిగతులను, ప్రజాసంస్కృతిని, ప్రజా సంబంధాలను లోతుగా అర్థం చేసుకున్న దృష్టికోణం గద్దర్ పాటకుంది. అందుకే అది చూపున్న పాటైంది. విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల మీద తల్లిదండ్రుల అంతరంగ కోణం నుండి రాసిన 'వందనాలు వందనాలమ్మో' పాట అట్లా ఇంకెవ్వరూ రాయలేనంత గొప్పగా గద్దర్ సృజించగలిగాడు. అందులో ప్రజలకు, పనికి, ప్రకృతికి, పరిసరాలకు, పశుపక్ష్యాదులకు, కుటుంబ సంబంధాలకు ఉండే ఆత్మీయతలను, అనురాగాలను గొప్పగా పాటలోకి ఒంపినతీరు ఎవ్వరినైనా కట్టిపడేస్తుంది. గద్దర్ పాటలను గురించి ఎవ్వరికి నచ్చినవి వారు ఉదహరించవచ్చుగాని, గద్దర్ పాటల్లోని లోతును అర్థం చేసుకోవడానికి ఇలాంటి పాట ఒక్కటి చాలు. కడుపు కాలిన తల్లుల దుఃఖం, నేలరాలిన బిడ్డల త్యాగం ఏక కాలం కండ్లముందుకొచ్చి తచ్చాడుతుంది. ఇలాంటి పాటలను అవలీలగా అల్లగలిగాడు గద్దర్. అందుకు కారణం ప్రజల పట్ల, ప్రజాజీవితం పట్ల లోతైన అవగాహన కలిగి ఉండడమే. ముఖ్యంగా మన సమాజంలో ఏ వర్గపు ప్రజలు ఎలా నడుచుకుంటారో గద్దర్‌కు బాగా తెలుసు. అట్లాగే అట్టడుగున ఉండే ప్రజల జీవిత తాత్వికతను అర్థం చేసుకున్న ప్రజావాగ్గేయ సూఫీ గురువు గద్దర్. గద్దర్ జీవితాన్ని రెండు భాగాలుగా అర్థం చేసుకోవచ్చు. బుల్లెట్ ద్వారానే ఈ దేశం విముక్తం అవుతుందని నమ్మిన దశ ఒకటైతే, బ్యాలెట్ ద్వారా, రాజ్యాంగ రక్షణ ద్వారా మాత్రమే ఈ పేదబీద జనాలకు స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం లభిస్తాయని భావించిన దశ రెండవది. బుల్లెట్, బ్యాలెట్ మార్గాలను ఎన్నుకునే సమయాల్లో ఎంతటి సంఘర్షణకు గురయ్యాడో ఇప్పుడు ఆలోచిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. గుంపులో గోవిందలాగే ఎవరో ప్రేరేపిస్తే, ఏమీ తెలియకుండా ఒక బాట వెంట నడుచుకుంటూ పోవడం ఎవరైనా చేయగలరు. కానీ, తనను నమ్ముకొని లక్షలాదిమంది ప్రజలు ఉన్నప్పుడు తను తీసుకునే ఒక స్టెప్ ఎందరినో ప్రభావితం చేస్తుంది. అనేక ప్రశ్నలు, సందేహాలను రేపుతుందని అనుకున్నప్పుడు, గద్దర్ తన స్థానం నుండి ఆలోచించినప్పుడు ఎంత సంఘర్షణను అనుభవించి ఉంటాడో ఊహించలేం. ఎన్నో సందిగ్ధతలు చుట్టుముట్టి ఉంటాయి. దగ్గరి స్నేహితులతో ఎన్నో చర్చలు చేయాల్సి వచ్చి ఉంటుంది. ఇంతకాలం నడిచిన దారిని కాదని సామాజిక అవసరాలు ముందుకు తెచ్చిన మార్గాలను అనుసరించాలనుకున్నప్పుడు గద్దర్ సాహసం చేశాడనే చెప్పొచ్చు. సాధారణంగా ఏ ఐడియాలజీతో పరిచయం లేని దళితులు అంబేడ్కరీయ ఉద్యమంలోకి వెళ్లడం చాలా సహజం. మరి అదే నాలుగైదు దశాబ్దాలు విప్లవోద్యమంలో జీవించి, అనేక నిర్బంధాలను ఎదుర్కొని, చావో రేవో ఈ జెండాకిందే అని బతికిన ఒక వారియర్, తను ఆ మార్గాన్ని కాదనుకోవడానికి ఎంతో ధైర్యం కావాలి. ముఖ్యంగా కొత్తగా ఎత్తుకోబోతున్న మార్గం మీద అచంచల విశ్వాసం ఉండాలి. అట్లా గద్దర్‌కు ఓటు రాజకీయాల మీద, బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన రాజ్యాధికార 'మాస్టర్? కీ' మీద గురి కుదిరింది కాబట్టే ఆయనలో ఒక మార్పు మొదలైంది. అది ఆయన వేషంలోను వ్యక్తమైంది. సూటు, బూటు వేసిన తీరుగానే, పాటలో కూడా వస్తుమార్పును తెచ్చింది. 'బానిసలారా లెండిరా, ఈ బాంచెన్ బతుకులు వద్దురా...' అని పాడేలా చేసింది. ఇవాళ గద్దర్ లేకపోవచ్చుగాని, అతని పాటలు నిరంతరం జనం గుండెల్లో సజీవంగానే ఉంటాయి.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# అక్రమ వలసలు విఫల అభివృద్ధి నమూనా

యువకుల్లో నిరుద్యోగిత తారా స్థాయికి చేరింది. వియత్నాం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో లేబర్ పార్టిసిపేషన్ 70 శాతం నుండి 80 శాతం ఉంటే, మన దేశంలో అది గరిష్టంగా 58 శాతం మాత్రమే. మహిళా కార్మికులలో ఇది 37 శాతం ఉంది. కోట్లాది కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదు. గుజరాత్‌లో కనీస వేతనం కేవలం రూ 220.30 మాత్రమే. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఉన్న కేరళ రాష్ట్రంలో అది రూ. 726.80. నేడు గ్రామీణ భారతంలో 65 శాతం ప్రజలు ఆధారపడే వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉంది. పెద్దనోట్ల రద్దు, జి.ఎస్.టి అసమగ్ర అమలు వంటి వాటి కారణంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. దీని మూలంగా లక్షలాది మంది కార్మికులు దేశంలో అంతర్గతంగా వలస బాట పట్టారు. ఈ మధ్య షారూఖ్ ఖాన్ నటించిన బాలీవుడ్ మూవీ "దంకీ" విడుదల అయింది. నలుగురు స్నేహితులు లీగల్‌గా ఇంగ్లండ్ వెళ్లేందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమవుతాయి. దీంతో దేశ సరిహద్దుల గుండా అక్రమంగా ప్రయాణించి లండన్ వెళ్లాలనుకుంటారు. ఆ క్రమంలో వీళ్లు పడిన కష్టాలేంటనేది సినిమా ఇతివృత్తం. దేశ సరిహద్దులగుండా అక్రమంగా ప్రయాణించడాన్ని డాంకీ ట్రావెల్ అంటారు. పంజాబ్‌లో దాన్ని డంకీ అని పిలుస్తారు. గుజరాత్, హరియాణా, పంజాబ్‌కు చెందిన చాలా మంది అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, యూరప్‌కు వెళ్ళేందుకు ఈ ప్రమాదకరమైన వలస మార్గాన్ని ఎంచుకుంటారు. ఈ మార్గంలో మానవ అక్రమ రవాణాకు సంబంధించి అంతర్జాతీయ నెట్‌వర్క్ పనిచేస్తుంటుంది. చాలా దేశాలు ఈ వ్యవస్థను నిర్మూలించినట్లు ప్రకటించుకున్నాయి కానీ, ఈ నెట్‌వర్క్ కొనసాగుతూనే ఉంది. అనేక మంది యువకులు అమెరికాకు వెళ్ళాలనే ఆశతో ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారు. "దంకీ ట్రావెల్" (అక్రమ రవాణా) సమస్య ఎంత తీవ్రంగా వుందనేది దీన్నిబట్టి అర్థమౌతుంది. సరిగ్గా ఈ సినిమాలో చూపించిన విధంగా ఫ్రాన్స్‌లో ఈ మధ్య ఒక సంఘటన జరగడం గమనార్హం. ఇటీవల ఫ్రాన్స్‌లో ఒక విమానాన్ని అక్రమ రవాణా అనే అను మానంతో ఫ్రాన్స్ అధికారులు వారం రోజులు నిలిపివేశారు. దుబాయ్ నుండి బయల్దేరే ఈ విమానంలో 303 మంది భారత్ ప్రయాణీకులు మెక్సికోకు, అక్కడ నుండి అక్రమంగా అమెరికా వెళ్ళడానికి దళారీలకు భారీగా ముట్టచెప్పారు. విషయం తెలుసుకున్న ఫ్రాన్స్ అధికారులు ఆ విమానాన్ని తిరిగి ముంబైకి పంపివేశారు. గత కొన్నేళ్లుగా ఇలాంటి సంఘటనలు అడపా దడపా జరుగుతూనే ఉన్నాయి. **మేధో వలసలు:** మేధో వలసలు ఎన్నో దశాబ్దాల కాలం నుంచీ ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలకు పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన యువకులు విద్యాభ్యాసం కోసమో, ఉద్యోగాల కోసమో వలసలు వెళ్తుండడం మనం చూస్తున్నాం. దీన్నే బ్రెయిన్ డ్రైన్ (మేధో వలసలు)గా పరిగణిస్తారు. మన ప్రధాని ఈ మధ్య దీనిని బ్రెయిన్ గైన్ (మేధో బ్యాంక్)గా



పరిగణించాలన్నారు. అయితే, ఇప్పుడు ఈ వలసలు అక్రమ మార్గాలలో కూడా కొనసాగుతుండటం ఆందోళనకరం. మన దేశానికి చెందిన సుమారు 1.8 కోట్ల మంది ప్రవాస భారతీయులు ప్రపంచం లోని అనేక దేశాల్లో నివసిస్తున్నారు. అయితే, వీరిలో చాలా మంది అక్రమ మార్గాలలో ఆయా దేశాలకు రవాణా అవుతుండడం శోచనీయం. తాజాగా 'ప్యూ' రీసెర్చ్ సెంటర్ నిర్వహించిన ఓ అధ్యయనంలో అమెరికాలో నివసిస్తున్న అక్రమ వలసదారుల జనాభాలో భారతీయులు మూడో స్థానంలో ఉన్నట్లు తేలింది. వాషింగ్టన్‌కు చెందిన థింక్ ట్యాంక్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం అమెరికాలో ప్రస్తుతం 7.25 లక్షల మంది భారతీయులు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నివసిస్తున్నారని తేలింది. 2022 అక్టోబరు 1 నుంచి 2023 సెప్టెంబరు 30 మధ్య అమెరికాకు 96,917 మంది భారతీయులు ఎలాంటి అనుమతులు లేకుండా సరిహద్దు దాటేందుకు ప్రయత్నించి దొరికిపోయారని, వారిని అరెస్టు చేశామని అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. ఈ 97 వేల మందిలో 30 వేల మంది కెనడా సరిహద్దు దగ్గర దాదాపు 42 వేల మంది మెక్సికో సరిహద్దుల్లో పట్టుబడినట్లు తెలి పింది. జనవరి 2022లో అమెరికా–కెనడా సరిహద్దుల దగ్గర భారత దేశానికి చెందిన నలుగురు సభ్యులు మంచుకి గడ్డకట్టి చనిపోయారని, అమెరికా కెనడా బోర్డర్ దగ్గర నలుగురు కుటుంబ సభ్యులు బోటు మునిగిపోవడం కారణంగా చనిపోయారని వార్తలు కూడా వచ్చాయి. అలాగే బ్రిటన్‌లో దాదాపు లక్ష మంది భారతీయులు అక్రమంగా నివసిస్తున్నారు. మన దేశ ప్రజల అక్రమ రవాణాతో సంబంధం ఉన్న 2925 ట్రావెల్ ఏజెంట్లను గుర్తించామని కేంద్ర ప్రభుత్వం చెప్తున్నప్పటికీ, వారిపై కఠిన చర్యలు లేవు. **వలసలు ఎందుకు పెరుగుతున్నాయి ?:** గతంలో మన దేశం నుంచి విదేశాలకు వెళ్లే ప్రవాస భారతీయులలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉండేవారు. వీరు మన దేశంలో రీసెర్చ్, ఇతర సదుపాయాలు లేని కారణంగా ఇతర దేశాల్లో చదువుకోడానికి లేదా పరిశోధన చేయడానికి వెళ్లేవారు. ఇప్పుడు వీరితో పాటుగా, మంచి ఉద్యోగాల కోసం, మెరుగైన జీవన ప్రమాణాల కోసం పెద్ద ఎత్తున మన దేశం నుండి ఇతర దేశాలకు వలసలు వెళ్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. విదేశాలకు అక్రమ వలసలు వెళ్లే వారిలో గుజరాత్, హరియాణా, పంజాబ్‌లకు చెందిన వారు ఉండడం గమనిస్తే గుజరాత్ అభివృద్ధి నమూనా డొల్లతనం మనకు అర్థం అవుతుంది. ఉద్యోగాల లేమి, కనీస జీతాలు లేకపోవడం, కఠిన ఆర్థిక పరిస్థితులు, సామాజిక అణిచివేత కారణంగా కూడా వలసలు పెరుగుతు న్నాయి. ఇదిలా వుండగా 2023 హాండ్లీ ప్రైవేట్ వెల్త్ మైగ్రేషన్ రిపోర్ట్ వారి నివేదిక ప్రకారం 6,500 మంది ధనికులు (హెచ్.ఎన్.ఐ) మన దేశం నుండి విదేశాలకు తమ మకాం మార్చారు. ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం ప్రవాస భారతీయులు 2023లో 125 బిలియన్ డాలర్ల మొత్తాన్ని మన దేశానికి పంపించారు. ప్రభుత్వాలు అనేక పథకాల ద్వారా ప్రవాస భారతీయులను ఆకర్షించే పని చేపట్టాయి. వారికి కొన్ని ప్రత్యేకమైన రాయితీలు కూడా ప్రకటించాయి. అయితే, అక్రమ వలసలు పెద్ద ఎత్తున పెరుగుతుండడం ఆందోళనకరం. మన దేశంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారి సంఖ్య క్రమేపీ తగ్గుతోందని ప్రభుత్వం చెబుతుండగా, కార్మికులు అక్రమ వలసలకు పాల్పడటాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? కరోనా కారణంగా దెబ్బతిన్న మన దేశ ఆర్థిక వ్యవస్థ ఇంకా పూర్తిగా గాడిలో పడలేదు. ఆర్థికవేత్తలు మన దేశ ఆర్థిక వ్యవస్థలో నమూనా రికవరీ (ధనికులకు భారీ వృద్ధి వుండగా, కింది స్థాయి వారి పరిస్థితి దిగజారుతోందని) ఉందని చెప్తున్నారు. ప్రపంచ అసమానతల నివేదిక 2022 ప్రకారం భారతదేశంలో ఆదాయ, సంపద అసమానతలు తీవ్రతరం అయ్యాయి. ఆక్స్‌ఫాం నివేదిక ప్రకారం కరోనా కాలంలో భారత దేశంలోని ధనికుల సంఖ్య 102 నుంచి 142 కు పెరిగింది. అది నేడు దాదాపు 170 కు చేరుకుంది. గౌతం అదానీ సగటు దినసరి ఆదాయం రూ. 1600 కోట్లు కాగా, మన దేశంలో 22 కోట్ల కష్ట జీవుల రోజువారీ ఆదాయం కేవలం రూ.375 మాత్రమే. భారత దేశంలో ఆదాయాల వ్యత్యాసం మునుపెన్నడూ చూడని దారుణ స్థితిలో ఉంది. పైస్థాయిలోని పది శాతం మంది 77 శాతం దేశ సంపదను కలిగి ఉన్నారు. జనాభాలో కింది సగానికి పైగా ఉన్న అట్టడుగు పేదలందరూ దేశ సంపదలో 3 శాతం వాటాను మాత్రమే కలిగి ఉన్నారు. మరో పక్క భారత దేశంలో ఉన్న 86 శాతం కుటుంబాల నికర ఆదాయం పడిపోయింది. 80 కోట్ల మంది ప్రభుత్వం ఇస్తున్న 5 కేజీల తిండి గింజలు కోసం ఎదురు చూసే పరిస్థితి ఉంటే, వారు పేదరికం నుంచి ఎలా బయటబడినట్లు? ప్రభుత్వ లెక్కల ప్రకారం చూసినా దేశంలో 21 శాతం పైబడి (34.6 కోట్ల) పేదలు ఉండడం గమనార్హం!! ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 14 శాతం మందికి సంవత్సరకాలంలో సగటు పని దినాల్లో పని చేసే అవకాశం లేకుండా పోయింది. నిరుద్యోగ సమస్య నేడు చాలా జఠిలంగా మారింది. యువకుల్లో నిరుద్యోగిత తారా స్థాయికి చేరింది. వియత్నాం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో లేబర్ పార్టిసిపేషన్ 70 శాతం నుండి 80 శాతం ఉంటే, మన దేశంలో అది గరిష్టంగా 58 శాతం మాత్రమే. మహిళా కార్మికులలో ఇది 37 శాతం ఉంది. కోట్లాది కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదు. గుజరాత్‌లో కనీస వేతనం కేవలం రూ. 220.30 మాత్రమే. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఉన్న కేరళ రాష్ట్రంలో అది రూ. 726.80. నేడు గ్రామీణ భారతంలో 65 శాతం ప్రజలు ఆధారపడే వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉంది. పెద్దనోట్ల రద్దు, జి.ఎస్.టి అసమగ్ర అమలు వంటి వాటి కారణంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. దీని మూలంగా లక్షలాది మంది కార్మికులు దేశంలో అంతర్గతంగా వలస బాట పట్టారు. ఇకనైనా ప్రభుత్వం ఉద్యోగ కల్పనపై దృష్టి పెట్టాలి. ఆదాయ, సంపద అసమానతలు తగ్గించాలి. కార్పొరేట్లపై పన్నులు వేసి, సామాన్యులకు ధరాభారం నుంచి ఉపశమనం కల్గించాలి. గ్రామీణ భారతంలో నెలకొని ఉన్న సంక్షోభాన్ని రూపు మాపేందుకు చర్యలు తీసుకోవాలి. పంటలకు కనీస మద్దతు ధర చెల్లించాలి. కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత కల్పించాలి. విదేశాలకు అక్రమ రవాణా చేసే ట్రావెల్ ఏజెన్సీలను, దళారీలను కఠినంగా శిక్షించాలి. అప్పుడు అక్రమ వలసలను నియంత్రించేందుకు అవకాశం ఉంది.

# ఆట కదా నితీషు...




ఆట కదరా బాసూ, ఆట కద నితీషు
ఆట కదరా నీకు సీయమ్ము పోస్టు
ఆట కదరా బాసూ..ఆట కదా నితీషు.
ఆట కదా జంపింగు, ఆట కదా
డంపింగు
మధ్యలో షిఫ్టింగు ఆట నీకు.
ఆట కదా కూటమి, ఆట కదా కూరిమి
సీటుకై యూ టర్న్ ఆట నీకు
ఆట కదరా బాసూ, ఆట కద నితీషు.
ఆట కదా యుద్ధాలు, ఆట కదా గగ్గోలు
అంతలోనే పగ్గాలు ఆట నీకు
ఆట కదరా బాసూ, ఆట కద నితీషు
ఆట కదరా నీకు సీయమ్ము పోస్టు
బీహారు సీయమ్ము పోస్టు.

(గత పదేళ్ళలో ఐదు సార్లు పార్టీ కూటములు మార్చి మార్చి, 9వ సారి బీహార్ సి.ఎం గా పదవి చేపట్టిన జేడీయూ నేత నితీశ్ కుమార్‌ని ఉద్దేశించి 'మిథునం' సినిమాలో 'ఆట కదరా శివా' పాటకు పేరడీ)

# ఒకానొక నగ్నాక్షరం



దుమ్మూ.. ధూళి పట్టిన
ఆచ్ఛాదనలన్నీ
ఒక్కొక్కటిగా విసర్జించి
పుటం పెట్టుకున్నాయి
రగులుతున్న నగ్నాక్షరాలు
చీడ పీడ పట్టిన
చీకటి పత్రాలపై
యుద్ధాన్ని ప్రకటిస్తున్నాయి
ఉన్మత్త ప్రేలాపలనల
నాలుకలను తెగనరికే
ఆయుధాలకు పోతపోస్తున్నాయి
అదిగో
తిరుగుబాటు శిఖరంపై
అక్షర తాండవం
సమస్యల రక్కసిపై
జనాగ్రహ ఘీంకారం
అచంచల భావ స్ఫూర్తితో
ఆగామి విప్లవాన్ని
కలం నాసికలు ఆఘ్రాణిస్తున్నాయి
రాజకీయ ఘస్మరులపై
అక్షర స్వరాలు
ముగింపు వాక్యాన్ని
నిర్మిస్తున్నాయి !

# జనసేన పార్టీ ఇంచార్జ్ ఆర్థిక సాయం



జనవరి 31 మచిలీపట్నం ప్రజాపాలన ప్రతినిధి: బందరుమండలం గరాలదిబ్బ గ్రామానికి చెందిన తిరు మలశెట్టినాగ మల్లేశ్వ రరావు,దుర్గారావు సోదరులకు ఇంటినిర్మాణం కొరకు జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూలి పేదరికంలో ఉండి ఇంటి పైకప్పు కూలిపోయే పరిస్థితిలో ఉన్న స్థితిని మత్స్యకార సంఘం లినాయకుడు మోకరవిలి తమ దృష్టికి తీసుకువచ్చారని పైకప్పు నిర్మాణానికి లి20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడంతో రేకులతో పై కప్పు నిర్మించుకున్నారని తెలిపారు మానవసేవే మాధవసేవని మా వంతు సహాయం అందిస్తున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి గృహాలు దెబ్బతిని నిర్మాణం చేసుకోలేక ఎండకు వానకు తడుస్తూ జీవనం సాగిస్తున్న వారికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఆదుకోవాలని బండి రామకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘనాయకులు మోకారవి, జనసేన పార్టీ నగర అధ్యక్షుడుగడ్డంరాజు, యూత్ అధ్యక్షులు కూనపురెడ్డిప్రసాద్,వేములచక్రి బొడ్డు శివాజీ, తిరుమల శెట్టిప్రసాద్,ఒడు గుపవన్,శాయనశివ,సు దర్శన్,మణిబాబు గరాలదిబ్బ గ్రామస్తులు, బాధితకుటుంబసభ్యులు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పరిష్కారమే దొరకని మినర్వా సందు...



మచిలీపట్నం టౌన్. జనవరి 30 ప్రజపాలన ప్రతినిధి:బందర్లో మొట్టమొ దటి సినిమా థియేటర్ అయిన మినర్వా సందు నేడు దుర్గందానికి ని లయం అయిందని, మచిలీపట్నం మున్సిపాలిటీగా ఉన్నప్పుడే బాగుందని, కార్పొరేషన్ అయిన తర్వాత సమస్యలు గాలికి వదిలేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే మచిలీపట్నం వ్యాపార కూడలి అయిన కోనేరు సెంటర్ చుట్టుపక్కల మురుగు నీటితో దుర్గంధం వస్తుందని, మున్సిపాలిటీగా ఉన్నప్పుడు ఈ సమస్య లేదని, కార్పొరేషన్ అయిన తర్వాత మురుగునీరు నిలువ ఉండటం వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యంగా కోనేరు సెంటర్ లో బహిరంగ మల మూత్ర విసర్జన, ఫోర్టురోడ్ లో బాదంపాల బండ్లు వారు అర్ధరాత్రి రోడ్డుపై పోసే నీరు, కోనేరు సెంటర్ నుండి కోటవారితుళ్ళ సెంటర్ వరకు డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల నీరు నిలిచి రోడ్లు పాడవుతున్నాయని గతంలో ఏపీ సి ఆర్ పి ఎఫ్ కృష్ణాజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ స్పందనలో ఫిర్యాదు చేసిన కమిషనర్ పెడచెవిని పెట్టడం,తాతారావు మిఠాయి కొట్టు వద్ద నుండి మినర్వా థియేటర్ కు వెళ్ళు రోడ్డు భరించలేని దుర్గంధం వస్తుండడంతో, వ్యాపారం కోసం వచ్చేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డెలివరీ కావలసిన స్త్రీని కనుక ఈ కంపులో ఐదు నిమిషాలు నిలబెడితే ఫ్రీ డెలివరీ అవుతుందని వ్యాఖ్యానిస్తున్నారు. మేదర్ బజారు వెనుక ఉన్న నివాసాలకు లావెటరీ సౌకర్యం లేకపోవడం వల్ల ఆ ఇళ్లలోనీరు ఈ డ్రైనేజీలో నిలవ ఉండటం ముఖ్య కారణంగా చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు.

## వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన అన్నవరపు వెంకటేశ్వరరావు దంపతులు కండువాగప్పి ఆహ్వా నించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జనవరి 31 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు బుధవారం వైఎస్సార్ పార్టీ నేత అన్నవరపు వెంకటేశ్వరరావు వారి సతీమణి మాజీ వార్డు మెంబర్ పద్మావతిలు వారి కుటుంబ సభ్యులు ఆ పార్టీని విడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసి న సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ తెదేపా కౌన్సిలర్లు,తెదేపా నేతలతో కలిసి వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూవైసీపీ పార్టీ విధివిధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలను సహించలేక ఆ పార్టీని వీడి తె లుగుదేశం పార్టీలోకి విచ్చేసిన సందర్భంగా వారిని తె లుగుదేశం పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నా మన్నారురానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీని రాష్ట్ర ప్రజానీకం బంగాళాఖాతంలో కలపడం ఖాయంఅని జోస్యం పలికారు ఈ కార్యక్రమంలో పలువురు తేదీ పా నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరు లు పాల్గొన్నారు.

## తీర ప్రాంతాలకు తీవ్ర అన్యాయం చేసిన ఎమ్మెల్యే ముదునూరి



మొగల్తూరు, జనవరి 31 (ప్రజాపాలన ప్రతినిధి) : నిధులు ఉన్నా సద్వినియోగం చేసుకోలేని అసమర్థ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజని ఆయన తన అసమర్థ పాలనతో తీర ప్రాంతాలకు తీవ్ర అన్యాయం చేశారని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు విమర్శించారు. తీరప్రాంత వాసుల చిరకాల కోరికయిన మొగల్తూరు మండలం మోడి వంతెన, వియర్ ఛానల్ ప్రాంతాలను బుధవారం మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర తీరప్రాంత గ్రామాలను మండల కేంద్రం మొగల్తూరుతో అనుసంధానం చేసేందుకు మొగల్తూరు – మోడి గ్రామాల మధ్య వంతెన నిర్మించాలని ప్రజలు ఐదు దశాబ్దాలుగా కోరుతున్నారని అన్నారు. సముద్ర తీరప్రాంత గ్రామాల్లో 4 వేల ఎకరాల భూములకు సాగునీరు అందించేందుకు ఈ నిర్మాణం వియర్ ఛానల్ దోహదపడుతుందని వియర్ ఛానల్ నిర్మాణం చేపట్టింది టీడీపీ ప్రభుత్వ హయాంలోనేనని గుర్తుచేసారు. టీడీపీ అనంతరం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వియర్ ఛానల్ నిర్మాణానికి నీళ్ళొదిలిందని 2018 లో టిడిపి హయాంలో తాము వియర్ ఛానల్ ఆధునీకరణకు పూనుకున్నామని అన్నారు. సముద్ర తీరప్రాంత వాసుల కల సాకారం చేసేందుకు టిడిపి హయాంలో అప్పటి పంచాయితీ రాజ్ మంత్రి నారా లోకేష్ చొరవతో మేము రూ. 10 కోట్లతో మోడి వంతెన నిర్మాణానికి, వియర్ ఛానల్ ఆధునీకరణ లో భాగంగా 3 రూ. 58 లక్షలతో ఆధునీకరణకు 2018 డిసెంబరులో నిధులు మంజూరుచేస్తూ నారా లోకేష్ శంకుస్థాపన కూడా చేసారని వంతెన నిర్మాణానికి, వియర్ ఛానల్ ఆధునీకరణకు టెండర్ పక్రియ సమయంలో ఎన్నిక రావటంతో పనులు నిలిచాయని ఆయన తెలిపారు. ఎన్నికల తరువాత ఎమ్మెల్యే ప్రసాదరాజు ఈ వంతెన నిర్మాణం చేస్తే టిడిపికే క్రెడిట్ దక్కుతుందనే దుర్మార్గపు ఆలోచనతో మోడి వంతెన పనులు నిలిపివేసి 2022 లో ముఖ్యమంత్రి జగన్ తో శంకుస్థాపన చేశారని శంకుస్థాపన పనులకు బటన్ నొక్కి 14 నెలలు గడుస్తున్నా నేటివరకు ప్రజలను మభ్యపెట్టడం తప్ప ఒక్క పని కూడా ముందుకు సాగలేదని అన్నారు. టిడిపి హయాంలో తెచ్చిన నిధులు ఇప్పటికి వున్నా ఆనిధులను వినియోగించలేని అసమర్థ ఎమ్మెల్యే ప్రసాదరాజు అని ఆయన మండిపడ్డారు. రాబోయే ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు మోడి వంతెన ప్రారంభిస్తానని ఆ ప్రాంత ప్రజలకు మాధవ నాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంద్రాజు రామన్న, చెంపాటి సత్యనారాయణ రాజు, బస్వాని ఏడుకొండలు, బొక్కా చక్రవర్తి, దాసరి లక్ష్మణరావు, బొక్కా సత్యనారాయణ, బొక్కా రాజు, కొల్లాటి హరికృష్ణ, నిప్పులేటి బోసు, బళ్ళ సత్తిబాబు, గుబ్బల సత్య నారాయణ, కుమ్మరపురుగు తాతాజీ, కటికల చంద్రరావు, వినుకొండ కాశీ, పులపర్తి త్రిమూర్తులు, అకన కోటి, బళ్ల మూర్తి, పెదసింగు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సంకల్పబలంతో అభివృద్ధి వైపు పయనించాలి



నరసాపురం, జనవరి 31 (ప్రజాపాలన ప్రతినిధి) :"విద్యావ్యవస్థలో వస్తున్న సంస్కరణలు, మరియు యువత సాధికారత సాధించేందుకు వస్తున్న సవాళ్ళు" అనే అంశంపై స్థానిక వై.ఎన్ కళాశాలలో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె. రామ్మోహనరావు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులు, మేజర్, మైనర్ సబ్జెక్టులు, ఇంటర్న్ షిప్, ప్రాజెక్టులు, స్కిల్స్ అభివృద్ధి చేసుకోవడం, ఆన్ లైన్ లెర్నింగ్ వంటి సంస్కరణలు ద్వారా నాణ్యమైన విద్యను అందించవచ్చని దీనిపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలిఈ సదస్సులు నిర్వహిస్తుందని ఆయన వివరించారు. 'డిగ్ వర్క్ ఫోర్స్' ద్వారానే అనేక సంస్థలు వారి కార్యకలాపాలు చేస్తున్నాయని స్కిల్స్ పెంపొందించుకొని ఇంటి నుంచే సంస్థలకు కావలసిన ప్రాజెక్ట్స్ కంప్లీట్ చేసి ఆదాయవనరులు మెరుగు పరుచుకొనవచ్చని విద్యార్థినీ విద్యార్థులు స్కిల్స్, నవకల్పనలు, యువతరం ఆలోచన విధానం ఈ మూడింటిని మార్చుకొంటూ క్రొత్త ఆలోచనలతో అనేక నవకల్పనలు చేయడం ద్వారా అనేక క్రొత్త వ్యాపారాలు, స్టార్ట్ అప్స్ వస్తున్నాయని తెలిపారు. ప్రపంచానికి తమని తాము పరిచయం చేసుకోవాలంటే ఆలోచనలకు పదును పెట్టాలని తమ అవసరం ప్రపంచానికి, సంస్థలకు ఉన్నదని నిరూపించుకోవాలంటే ముందుగా మీలో స్కిల్స్ పెంపొందించుకోవాలని అన్నారు. చదువుకొనే సమయం లోనే తపస్సుగా చదివి నాలెడ్జ్ పెంచుకోవాలని ఇండస్ట్రియల్ రివల్యూషన్ వచ్చినట్లే ఎడ్యుకేషన్లో కూడా రివల్యూషన్ వస్తున్నాయని 4.0 నుంచి 5.0 గా ఎడ్యుకేషన్ రివల్యూషన్ వచ్చిందని టెక్నాలజీకి యువత బానిస కాకుండా టెక్నాలజీని ఉపయోగించు కొంటూ సంకల్పబలంతో అభివృద్ధిపథం వైపు విద్యార్థిని విద్యార్థులు పయనించాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ ఉన్నత విద్యా మండలి తీసుకొస్తున్న సంస్కరణల వలన ఉన్నతవిద్యలో నాణ్యతా ప్రమాణాలను పెంచవచ్చని అన్నారు. తమ కళాశాలలో అనేక మౌలిక వసతులను కల్పిస్తున్నామని విద్యార్థిని విద్యార్థులకు నాణ్యతకల్గిన విద్యను అందించటంతో పాటు నైపుణ్యం పెంపొందే విదంగా హెచ్.ఆర్.డి సెంటర్, ఇన్నోవేషన్ అండ్ ఎంట్రీప్రేన్యూర్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని రీసెర్చ్ సెంటర్ ద్వారా రీసెర్చ్ కు పెద్ద పీట వేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏకడమిక్, రీసర్చ్ ఎడ్వైజర్ ఆర్.వి. సుబ్బారావు, %శ్రీ% ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, పి జి డైరెక్టర్ డాక్టర్ ఎన్. చింతారావు, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. పార్ధసారధి, వైస్ ప్రిన్సిపల్ బెజవాడ వెంకటరత్నం, అధ్యాపక, అధ్యాప కేతర సిబ్బంది, విద్యార్థిని విధార్థులు పాల్గొన్నారు.

# తోట సమక్షంలో తెదేపాలో చేరిన వైసిపి నాయకులు.



భీమవరం, జనవరి 31 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ సమక్షంలో భీమవరం మండలం దిరుసుమరు గ్రామానికి చెందిన 50 మంది వైసీపీ నాయకులు బుధవారం తెలుగు దేశంపార్టీలో చేరారు. భీమవరం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా తెదేపా కార్యాలయంలో వైసీపీ నాయకులకు జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతా రామలక్ష్మి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అరాచక పాలనకు విసుగు చెందిన వైసీపీ దళిత సామాజిక వర్గానికి చెందిన 50 మంది తెదేపాలో చేరడం అభినందనీయమని అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పులలో కూరుకుపోయిందని అప్పు చేసి జీతాలు ఇవ్వాల్సిన పరిస్థితులు నేడు రాష్ట్రంలో నెలకొన్నాయని దళితల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ చంద్రబాబు ప్రవేశపెట్టిన దళిత సంక్షేమ పథకాలను రద్దుచేసి దళితుల అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శిస్తూ త్వరలో రానున్న ఎన్నికలలో తెదేపా, జనసేన పార్టీలు విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కౌరు పృథ్విశంకర్ మాట్లాడుతూ వైసీపీని అధికారంలోకి తీసుకురావడానికి కష్టించి పనిచేసిన ఎస్సీ నాయకులను వైసిపి విస్మరించినందునే తెదేపాలో చేరారని పార్టీ సభ్యత్వం తీసుకున్న వారంతా తెదేపా, జనసేన ఆశయాలకు అనుకూలంగా కష్టించి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిరుసుమర్రు గ్రామపంచాయితీ వార్డ్ మెంబర్ తోకల కాతరాజు, బేతాళ బెంజిమెన్, బాలే ప్రసాద్, దాసరి జార్జ్ విక్టర్, రాట్నాల రాంబాబుల ఆధ్వర్యంలో 50 మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో భీమవరం మండల తెదేపా అధ్యక్షుడు రేవు వెంకన్న, ప్రధాన కార్యదర్శి కౌరు పృథ్వి శంకర్, ఐటీడీపీ మండల అధ్యక్షుడు బొడ్డు మోహన్, పట్టణ తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మైగాపుల గంగారం తదితరులు పాల్గొన్నారు.























**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం, ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# లోకేష్...దే అంతా...!

విజయవాడ, గుంటూరు, జనవరి 31 ప్రజాపాలన ప్రతినిధి : రాజకీయాల్లో దూకుడుతోపాటు అనుభవానికి కూడా పెద్దపీట వేస్తేనే రాణించగలుగుతారు. సీనియర్లు పాత చింతకాయ పచ్చడి లాంటి వారని పక్కనపెడుతూ పూర్తిగా యువతకే ప్రాధాన్యత ఇస్తే కొత్త చింతకాయ పచ్చడితో ఆరోగ్య సమస్యలు రావడం ఖాయం. ఈ పచ్చడి ఉదాహరణ ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి సరిగ్గా సరిపోతుంది. తనది నలభై ఏండ్ల రాజకీయ అనుభవమని నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ చెబుతుంటారు. అయితే టీడీపీలో మాత్రం ప్రస్తుతం అనుభవం కన్నా యువనేత నారా లోకేశ్ పెత్తనమే సాగుతోంది. త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. తెలుగుదేశం ఆవిర్భావం నుండి పార్టీలోనే ఉంటూ కష్టకాలంలోనూ చేదోడుగా ఉన్న సీనియర్లను కొత్త రక్తం పేరుతో యువనేత లోకేశ్ పక్కన పెడుతున్నారు. పార్టీ అభ్యర్థుల బయోడేటా కంటే వారి ఆర్థిక బ్యాలెన్స్ షీట్లకే లోకేశ్ అధిక ప్రాధాన్యతిస్తున్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని విస్మరిస్తూ డబ్బు సంచులతో వచ్చే ప్యారాచూట్లనే బరిలోకి దింపుతున్నారు. పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు టికెట్ల కేటాయింపులో విద్యావంతులకు, సామాజికవేత్తలకు, బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యతిస్తే అదే పార్టీలో ఇప్పుడు దానికి భిన్నంగా ప్రస్తుతం ఆయన మనుమడు నారా లోకేశ్ మాత్రం డబ్బుకే ప్రాధాన్యత ఇస్తున్నారని పార్టీ సీనియర్లే చెబుతున్నారు. పార్టీకి నాయకులు చేసిన సేవ, ప్రజసేవ కంటే ఎన్నికల్లో వారెంత ఖర్చు పెట్టగలరు..? పార్టీకి వారు ఎన్ని నిధులు ఇవ్వగలరు..? అనే ఆర్థికాంశాలకే లోకేశ్ కోటరీ పెద్దపీట వేస్తోంది.

తెలుగుదేశం వ్యవహారాలన్నీ ఇప్పుడు లోకేశ్ చుట్టే తిరుగుతున్న దశలో యువనేత అరంగేట్రమే ఆసక్తికరం. 2014 ఎన్నికల ముందు తెరవెనుక ఉన్న నారా లోకేశ్ టీడీపీ అధికార పగ్గాలు చేపట్టాక తెర ముందుకు వచ్చారు. లోకేశ్ సొంత సామాజిక వర్గం వారితో కూడిన భజనపరులను తన చుట్టూ చేర్చుకొని ఒక కోటరీ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఆయన 2017లో ఎమ్మెల్సీగా ఎన్నికై మంత్రి పదవి చేపట్టాక ప్రభుత్వంలో, పార్టీలో కోటరీ జోక్యం పెరిగిపోయింది. ఆ కోటరీ వ్యవహారంతో పార్టీ అభివృద్ధి కంటే పతనావస్థకి దిగజారుతోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులను విస్మరించి లోకేశ్ అండ్ కో తమ అభిప్రాయాలే ప్రతిధ్వనించేలా 'ఎకోఛేంబర్'కే పరిమితమై నిర్ణయాలను తీసుకుంటోంది. రాజకీయాల్లో ఓనమాలు కూడా తెలియని వారు ల్యాప్‌టాప్‌లు పెట్టుకొని వ్యూహకర్తలు అనే పేరుతో సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న నేతలకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు కూడా తెలియని వారు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. ఏ మండలం ఏ నియోజకవర్గం పరిధిలోకి వస్తుందో, ఏ నియోజకవర్గం ఏ జిల్లాలోకి వస్తుందో కూడా తెలియని వ్యూహకర్తల కబంధ హస్తాల్లో పార్టీ చిక్కుకుంది. కనీసం విద్యార్థి సంఘం నాయకులుగా కూడా పనిచేయని వారు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ పదవుల మధ్య తేడాలు కూడా తెలియని వారు, పూర్తిగా రాజకీయ అనుభవరాహిత్యం వారితో ఉన్న ఈ కోటరీ సలహాలు తీసుకోవాల్సిన



దుస్థితి పార్టీ సీనియర్లకు ఏర్పడింది. నారా లోకేశ్‌పై ఈ 'ల్యాప్‌టాప్ బాయ్స్' కోటరీ ప్రభావం ఎంతుందో చెప్పడానికి యువనేత చేసిన యువగళం పాదయాత్రే నిదర్శనం. లోకేశ్ పాదయాత్రతో ప్రజల మనస్సులను గెల్చుకోవడం కంటే దీన్ని ఒక ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లా నిర్వహించడానికే ఈ కోటరీ అధిక ప్రాధాన్యత ఇచ్చింది. పాదయాత్రలో ప్రజలను నేరుగా కలుసుకొని వారి కష్టాలను తెలుసుకునే అవకాశాలుంటే, అందుకు భిన్నంగా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి యువగళాన్ని ఒక సినిమా కార్యక్రమంలా నిర్వహించారు. సెల్ఫీలు, డ్రోన్‌లకు ఇచ్చిన ప్రాధాన్యత పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఇవ్వలేదు. ఈ కోటరీ ఆర్భాటంతో యువగళం ఆయా నియోజకవర్గాల్లో ప్రవేశిస్తున్న సమయంలో నిజమైన పార్టీ కార్యకర్తలకు, నేతలకు గుర్తింపు లభించలేదు. పాదయాత్ర సందర్భంగా భారీగా ఖర్చు పెట్టిన వారికే లోకేశ్ కోటరీ ప్రాధాన్యత ఇవ్వడంతో తెలుగుదేశం టికెట్ల కోసం వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, ఎన్‌ఆర్‌ఐలు క్యూ కట్టారు. తెలుగునాట గతంలో నిర్వహించిన రాజకీయ నేతల పాదయాత్రలకు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించింది. వైఎస్. రాజశేఖర రెడ్డి 'ప్రజా ప్రస్థానం', నారా చంద్రబాబు నాయుడు 'వస్తున్నా మీ కోసం', వైఎస్. జగన్మోహన్‌రెడ్డి 'ప్రజా సంకల్ప' పాదయాత్రలతో వారు అధికారం చేపట్టడమే కాకుండా, దీన్ని వారు రాజకీయ భవిష్యత్తుకు మార్గదర్శకంగా మల్చుకున్నారు. విజయవంతమైన ఈ పాదయాత్రలను స్ఫూర్తిగా తీసుకున్న లోకేశ్ తన రాజకీయ భవిష్యత్తు కోసం 400 రోజులు నడిచి 4 వేల కి.మీ.లు పూర్తిచేయాలని 'యువగళం' పాదయాత్రను 2023 జనవరి 27న కుప్పంలో ప్రాంభించారు. అయితే ఆయన పెట్టుకున్న లక్ష్యానికి భిన్నంగా 227 రోజులలో 3132 కి.మీలు నడిచి ఇచ్ఛాపురంలో ముగించాల్సిన పాదయాత్రను భోగాపురంలో భారీ సభ నిర్వహించి మమ అనిపించారు. పార్టీకి మొదటి నుండి పట్టున్న విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో అడుగుపెట్టకుండానే యువగళం పూర్తి కావడంతో అక్కడి పార్టీ కార్యకర్తలు, నాయకులు నిరుత్సాహపడ్డారు. సువర్ణావకాశం చేజారిందా? యువగళం పాదయాత్రతో వచ్చిన రాజకీయ ఎదుగుదల సువర్ణావకాశాన్ని యువనేత లోకేశ్ చేజార్చుకున్నారు. పాదయాత్రతో లోకేశ్ రాజకీయ పరిపక్వత సాధిస్తున్నారని తొలుత వచ్చిన అంచనాలు చంద్రబాబు అరెస్టుతో పటాపంచలయ్యాయి. తండ్రి అరెస్టుతో స్థైర్యాన్ని కోల్పోయిన లోకేశ్ చంద్రబాబు జైలుపాలు కావడాన్ని పార్టీ తరఫున ఎండగట్టాలనే విషయాన్ని విస్మరించి దాన్ని పార్టీ సమస్యగా కాకుండా, ఒక కుటుంబ సమస్యగానే భావించారు. రాష్ట్రంలో ఉండి చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా పార్టీ కార్యకర్తలకు, నేతలకు మార్గదర్శకంగా ఉంటూ నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సిన లోకేశ్ తండ్రి విడుదల కోసం న్యాయ సలహా పేరుతో రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాలకు మంగళం పాడి ఢిల్లీ లోనే రోజుల తరబడి కూర్చున్నారు. లోకేశ్ ఢిల్లీ లో ఉన్నంత కాలం చంద్రబాబుకు బెయిల్ రాలేదు, తనను కూడా అరెస్టు చేస్తారనే భయంతో ఆయన రాష్ట్రంలో లేరనే వ్యాఖ్యలు పార్టీలోనే వినిపించాయి. చంద్రబాబు అరెస్టుకు ముందు లోకేశ్ నిర్వహించిన మొదటి విడత పాదయాత్రకు, అరెస్టు అనంతరం నిర్వహించిన రెండో విడత పాదయాత్ర మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపించింది. మొదటి విడతలో పార్టీ బలం పెరగడానికి పాదయాత్ర చేస్తున్నట్టు కనిపించగా, రెండో విడతలో మొక్కుబడిగా చేపట్టి హడావుడిగా ముగించారు. మొదటి విడతలో ఆయా నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థుల కోసం దృష్టి పెట్టిన ఆయన రెండో విడత అనంతరం అభ్యర్థుల ఎంపికలో ఆర్థిక బ్యాలన్స్ షీట్లకే ప్రాధాన్యతిస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల కంటే వ్యాపారవేత్తలను, ఎన్‌ఆర్‌ఐలను కలుసుకోవాడానికే లోకేశ్ ప్రాముఖ్యతిస్తున్నారు. అంతేకాక రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బాగోగులను పట్టించుకోవాల్సిన ఆయన మంగళగిరికే పరిమితమయ్యారు.

రాజకీయాల్లో ప్రవేశించక ముందు సొంత వ్యాపారాలను నిర్వహించిన లోకేశ్‌కు బిజినెస్ వాసన పోలేదు. యువకుడైన లోకేశ్ కార్పొరేట్ స్టైల్‌లో వారంలో ఐదు రోజులే పనిచేస్తుండగా, చంద్రబాబు 72 ఏళ్ల వయస్సులో కూడా అహర్నిశలు కష్టపడుతున్నారు. లోకేశ్ రాజకీయాలను, ఎన్నికలను ఒక మనీ గేమ్‌గానే చూస్తున్నారు. 2014లో అధికారంలోకి వచ్చాక లోకేశ్ కోటరీకి ప్రాధాన్యత అధికమైంది. కోటరీ సలహాలు, సూచనలతో క్షేత్రస్థాయిలోని వాస్తవాలను విస్మరించిన తెలుగుదేశం 2019లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. వాస్తవాలకు భిన్నంగా సోషల్ మీడియా, ట్వీట్‌లకే పరిమితమవుతూ, అనుకూల మీడియాలోని వార్తలను చూస్తూ అంతా అనుకూలంగానే ఉందని భ్రమల్లో తేలుతున్న లోకేశ్ కోటరీకి చంద్రబాబు అరెస్టుతో దిమ్మతిరిగింది. ఆ ఘటనతో ఏమి చేయాలో తెలియక కొట్టుమిట్టాడుతున్న తెలుగుదేశానికి జనసేనాని పవన్ కల్యాణ్ పొత్తు ప్రకటన భారీ ఉపశమనాన్ని ఇచ్చింది. 2014లో పవన్ మద్దతుతో అధికారానికి వచ్చిన తర్వాత ప్రధానంగా లోకేశ్ బృందం వ్యవహారశైలితో జనసేనను దూరం చేసుకున్న టీడీపీ 2019లో తగిన మూల్యం చెల్లించుకుంది. లోకేశ్ ప్రజల ఆకాంక్షలను, నాడిని తెలుసుకోకుండా కోటరీ మాటలనే నమ్ముకుంటే మరోసారి 2019 ఫలితాలు పునరావృతం కావడం ఖాయం. క్షేత్రస్థాయిలో నిత్యం ప్రజల మధ్య ఉండే పార్టీ నేతలు, కార్యకర్తల నుండి ప్రజలు ఏమి కోరుకుంటున్నారో తెలుసుకుంటే పార్టీకి ఈ కోటరీ వ్యూహకర్తల అవసరమే ఉండదు. వాస్తవికత ప్రతిబింబించని సర్వేలు చేస్తూ, కోటరీ సూచనలను అనుసరిస్తే పార్టీకి ఎన్నికల్లో మరోసారి భంగపాటు తప్పదు. జగన్ జనంతో కలవరని విమర్శించే లోకేశ్ తాను కూడా 'ఎకోఛాంబర్' నుంచే నిర్ణయాలు తీసుకుంటున్నాను అనే ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రభుత్వ వ్యతిరేకతతో ఆంధ్రప్రదేశ్‌లో అందలం ఖాయమనే అతి విశ్వాసంతో లోకేశ్ కోటరీ బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ల ఆధారంగా టికెట్ల కేటాయింపు మొదలుపెట్టారు. ఈ మితిమీరిన విశ్వాసం మొదటికే మోసం కావచ్చనే ప్రాథమిక సూత్రాన్ని లోకేశ్ అండ్ కో విస్మరిస్తోంది. బాబు భవిష్యత్తు గ్యారెంటీ అని ప్రచారం చేసుకుంటున్న టీడీపీకి అధికారం గ్యారెంటీ కావాలంటే పార్టీ వ్యవహారాలకు లోకేశ్ కోటరీని దూరంగా పెట్టాల్సిన అవసరాన్ని గుర్తించాలి. 2024లో సానుకూల ఫలితాలు రాకుంటే లోకేశ్‌తో పాటు ఆయన కోటరీ తిరిగి తమ సొంత వ్యాపారాలు చేసుకుంటారు. మొదటి నుండి పార్టీనే నమ్ముకున్న పార్టీ నేతలు, కార్యకర్తల పరిస్థితి ఏమిటి..? 2019 అనుభవాల నుండి గుణపాఠాలు నేర్చుకోకుండా ఈ ల్యాప్‌టాప్ కోటరీని, అనుకూల మీడియా వార్తలనే నమ్ముకుంటే తెలుగుదేశం మరోసారి పుట్టమునగడం ఖాయం..

## టీడీపీలో అనంత చిచ్చు...




అనంతపురం, జనవరి 31 ప్రజాపాలన ప్రతినిధి : అనంతపురం జిల్లాలోనే కాదు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిటాల కుటుంబం, జేసీ కుటుంబం అంటే తెలియని వారెవరు ఉండరు. మూడు దశాబ్దాల అనంతపురం రాజకీయాల్లో ఈ రెండు కుటుంబాలదీ ప్రత్యేకమైన స్థానం. అయితే రాబోయే ఎన్నికల్లో కుటుంబానికి ఒకటే టికెట్ అన్న సాంప్రదాయాన్ని తెలుగుదేశం పార్టీ తెరమీదకి తీసుకురావడంతో ఈ రెండు కుటుంబాలలో రెండో టికెట్ సంగతి ఏంటీ అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. రాబోయే ఎన్నికల్లో జేసీ కుటుంబం నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తారని జేసీ ప్రభాకర్ రెడ్డి తేల్చి చెప్పారు. ఇప్పటికే తాడిపత్రి అసెంబ్లీ బరిలో జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడు జేసీ అస్మిత్ రెడ్డి టికెట్ కన్ఫామ్ అయింది. మరో టికెట్ జేసీ దివాకర్ రెడ్డి కుమారుడైన పవన్ కుమార్ రెడ్డి అనంతపురం ఎంపీ బరిలో ఉంటారని ప్రభాకర్ రెడ్డి చెబుతున్నారు. జేసీ కుటుంబానికి మరో టికెట్ ఇస్తారని ప్రభాకర్ రెడ్డి ధీమాతో ఉన్నారు. ఎందుకంటే అందరూ వేరు.. జేసీ కుటుంబం వేరు అంటున్నారు ప్రభాకర్ రెడ్డి. అందరిని ఒకే ఘాటుకి పార్టీ అధినేత చంద్రబాబు కడతారు అని నేను అనుకోవడం లేదంటున్నారు జేసీ ప్రభాకర్ రెడ్డి. 2019 ఎన్నికల్లో జేసీ కుటుంబానికి రెండు టికెట్లు కేటాయించింది టీడీపీ అధిష్టానం. అయితే గడిచిన మూడున్నరేళ్ళుగా జేసీ దివాకర్ రెడ్డి కుమారుడు జేసీ పవన్ రెడ్డి పొలిటికల్‌గా కాస్త ఇనాక్టివ్‌గా ఉండడంతో టిక్కెట్‌పై అనుమానాలు వ్యక్తం అవుతున్న సమయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి కుండబద్దలు కొట్టినట్లు తమకు రెండు టికెట్లు వస్తాయని చెప్పారు. ఇదిలావుంటే, ఈసారి అనంతపురం ఎంపీ బరిలో బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని నిలబెట్టాలనే ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు పరిటాల కుటుంబంలో కూడా రాబోయే ఎన్నికల్లో రెండు టికెట్లు ఆశిస్తున్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న పరిటాల సునీత? ధర్మవరం ఇన్‌చార్జిగా ఉన్న పరిటాల శ్రీరామ్ రాబోయే ఎన్నికల్లో రాప్తాడు, ధర్మవరం నుంచి పోటీ చేస్తామని చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన అనంతరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ టీడీపీ నుంచి బీజేపీలో జాయిన్ అయ్యారు. దీంతో చంద్రబాబు నాయుడు ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జిగా పరిటాల శ్రీరామ్ ను నియమించారు. గడిచిన నాలుగేళ్లుగా పరిటాల శ్రీరామ్ ధర్మవరంలో కార్యకర్తలతో అనేక కార్యక్రమాలు చేపట్టారు. టీడీపీ బలోపేతానికి కృషి చేశారు. రాబోయే ఎన్నికల్లో రాప్తాడు, ధర్మవరం రెండు సీట్లు మావే అంటున్నారు పరిటాల కుటుంబం. ఇలా జేసీ కుటుంబం, పరిటాల కుటుంబం రెండు టికెట్లు ఆశిస్తుండడంతో టీడీపీ అధిష్టానం అంతర్మథనంలో పడిందట. ఒక కుటుంబానికి ఒకటే టికెట్ అన్న సాంప్రదాయం మాకు వర్తించదు అంటున్నారు జేసీ కుటుంబం, పరిటాల కుటుంబం. చూడాలి మరీ అధినేత చంద్రబాబు ఎవరికి టికెట్ ఇస్తారు.. ఎవరిని బుజ్జగిస్తారో అన్నదీ.

## తలనొప్పిగా మారిన స్థానాలు

విజయవాడ, జనవరి 31 ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల కోసం అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా వెళ్తోంది. నెల రోజులుగా నియోజకవర్గాల వారీగా ఇంచార్జిల మార్పుపై వైసీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. మరో వైపు ఇప్పటికే ఎన్నికల శంఖారావం కూడా పూరించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. బొబ్బిలిలో సిద్ధం సభ ద్వారా సమరశంఖం పూరించారు వైసీపీ అధినేత వైఎస్ జగన్. మరో నాలుగు ప్రాంతాల్లో సభలు పెట్టేందుకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో పాగా వేయాలనేదీ ముఖ్యమంత్రి జగన్ టార్గెట్‌గా పెట్టుకున్నారు. దానికి అనుగుణంగానే సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీల స్థానాల్లో మార్పులు చేర్పులు చేస్తున్నారు. కొంత మంది ఎమ్మెల్యేలను ఒకచోట నుంచి మరో చోటుకి మారుస్తున్నారు. మరికొంత మందికి టిక్కెట్లు నిరాకరిస్తున్నారు. ఇక, లోక్ సభ స్థానాల విషయంలో కూడా ఆచితూచి అడుగులు వేస్తున్నారు వైఎస్ జగన్. కొంతమంది ఎమ్మెల్యేలను ఎంపీ అభ్యర్థులుగా పంపిస్తున్నారు. మరికొంత మంది ఎంపీలను ఈ సారి అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలుగా నియమించారు. ఆయా అభ్యర్థులపై వచ్చిన సర్వే నివేదికలు, పనితీరు ఆధారంగా ఈ మార్పులు చేస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. స్థానికంగా ప్రజల్లో ఉన్న వ్యతిరేకతతో పాటు పార్టీ కేడర్‌ను కలుపుకునిపోవడంలో విఫలమైన అభ్యర్థుల విషయంలో పార్టీ అధినేత జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే చాలా చోట్ల అసెంబ్లీతో పాటు పార్లమెంట్ ఇంచార్జిలను కూడా మార్పు చేశారు. ఇప్పటి వరకూ మొత్తం నాలుగు జాబితాలు ప్రకటించింది వైఎస్సార్‌సీపీ. మొత్తం 68 స్థానాలకు ఇంచార్జిలను మార్పు చేశారు. వీటిలో 58 అసెంబ్లీ స్థానాలుండగా, మరో 10 ఎంపీ స్థానాలున్నాయి. జనవరి 18వ తేదీన నాలుగో విడత జాబితాను ప్రకటించింది వైసీపీ అధిష్టానం. అప్పటి నుంచి ఐదో విడత జాబితాపై పార్టీ పెద్దలు కసరత్తు చేస్తున్నారు. అయితే, కొన్ని స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికలో వైసీపీ అధిష్టానం తలలు పట్టుకుంటుంది. సామాజిక సమీకరణాలతో పాటు గెలుపు గుర్రాలను ఎంపిక చేయడం పార్టీకి తలనొప్పిగా మారింది. దీంతో ఆయా స్థానాల్లో అభ్యర్థులపై కసరత్తు కొలిక్కి రావడం లేదు. కసరత్తు పూర్తికాకపోవడంతో ఐదో విడత అభ్యర్థుల ప్రకటన రోజురోజుకూ ఆలస్యం అవుతుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిల మార్పులో భాగంగా ఇప్పటివరకూ 58 అసెంబ్లీ స్థానాలతో పాటు 10 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను మార్పు చేశారు. మిగిలిన 13 ఎంపీ స్థానాల్లో మూడు స్థానాల్లో ఎలాంటి మార్పు లేదని తెలుస్తోంది. కడప ఎంపీ అవినాష్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ స్థానాలు పదిలంగానే ఉన్నాయి. ఇక, మిగిలిన పది స్థానాల అభ్యర్థుల ఎంపిక అధిష్టానానికి తలనొప్పిగా మారింది. వీటిలో ఒకట్రెండు స్థానాలకు క్లారిటీ వచ్చిందని తెలిసింది. మిగిలిన ఏడెనిమిది స్థానాలకు పలువురు పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు. అలాగే అసెంబ్లీ స్థానాల విషయంలో కూడా కొన్ని మార్పులు చేద్దామనుకున్న స్థానాలను సిట్టింగ్‌లకే ఇచ్చేలా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. వీటిలో బొబ్బిలి సిట్టింగ్ ఎమ్మెల్యే అప్పల నాయుడుకు తిరిగి కేటాయించే చాన్స్ ఉంది. ఇక్కడ కొప్పుల వెలమ అభ్యర్థిని రంగంలోకి దించాలని అనుకున్నప్పటికీ సరైన అభ్యర్థి దొరక్కపోవడంతో అప్పల నాయుడును కొనసాగించే అవకాశం కనిపిస్తుంది. ఇక, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కు తిరిగి ఇదే స్థానం ఖరారయ్యే అవకాశం ఉంది. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్‌కు తిరిగి అక్కడే సీటు కేటాయించే అవకాశం ఉంది. ఇక ఎంపీ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక కొలిక్కి రాలేదు. విజయనగరం ఎంపీగా మజ్జి శ్రీను అనుకున్నప్పటికీ ఈయన స్థానంలో చంద్రశేఖర్ పేరు వినిపిస్తుంది. అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా మంత్రి గుడివాడ అమర్నాథ్ పేరు వినపడుతుంది. ఇక కాకినాడ పార్లమెంట్ స్థానానికి చలమలశెట్టి సునీల్ పేరు దాదాపు ఖరారయినట్లేనని తెలుస్తోంది. రాజమండ్రి ఎంపీగా జక్కంపూడి రాజా పేరు పరిశీలించినప్పటికీ వెలమ సామాజిక వర్గం అభ్యర్థి కోసం పలువురు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అమలాపురం ఎంపీగా ఎలీజా అనుకున్నప్పటికీ ఆయన స్థానంలో మరొకరి కోసం అధిష్టానం పెద్దలు వెతుకుతున్నారు. మచిలీపట్నం పార్లమెంట్ ఇంచార్జిగా అవనిగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పేరు పరిశీలనలో ఉంది.. గుంటూరు స్థానానికి మేయర్ కావటి మనోహర్ నాయుడు పేరు మొదట్లో పరిశీలించినా, ఆయన వద్దనుకున్నట్లు తెలిస్తోంది. అందుకే మరో బలమైన అభ్యర్థి కోసం అధిష్టానం పలువురి పేర్లను పరిశీలిస్తోంది. నరసరావుపేట ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్ దాదాపు ఖరారయినట్లే అని సమాచారం. నంద్యాల టిక్కెట్‌ను మైనార్టీలకు ఇచ్చే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మద్దిశెట్టి వేణుగోపాల్ లేదా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ పెద్దల నుంచి అందుతున్న సమాచారం. ఈ స్థానాలపై కసరత్తు కొలిక్కి రావడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది.



# బాలయ్యని రాత్రంతా కష్టపెడుతున్నారుగా!



నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా బాబి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. బాలయ్య ఇమేజ్ కి...బాబి మాస్ అంశాన్ని జోడించి తెరకెక్కిస్తోన్న చిత్రమిది. బోయపాటి తర్వాత హీరోని ఆ రేంజ్ లో చూపించగల దర్శకుడిగా బాబికి పేరుంది. ఈ నేపథ్యంలో ఈ కాంబినేషన్ లో సినిమా అంటే అంచనాలు భారీగానే ఏర్పడుతున్నాయి. బాల య్యని ఎలా చూపించబోతున్నాడు? అన్న ఉత్సాహం అభిమానుల్లో ఉరకలేస్తుంది. ఈ నేపథ్యంలో సినిమాకి సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఒకటి అందింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతోంది. దీనిలో భాగంగా బాలకృష్ణపై ఓ భారీ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారుట. అయితే ఈ ఫైట్ అంతా రాత్రిపూట చిత్రీకరించాల్సి రావడంతో షూట్ అంతా నైట్ జరుగుతుందని తెలుస్తోంది. అలాగే ఈ షెడ్యూల్ ల్లోనే నైట్ సన్నివేశాలు పూర్తి చేస్తున్నారుట. దీనిలో భాగంగా ఈ షెడ్యూల్ అంతా నైట్ లోనే పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది. బాలయ్య చేసే ఈ యాక్షన్ సన్నివేశాలు సినిమాకే హైలైట్ గా ఉంటాయట. దీంతో ఈ సన్నివేశాలకు ఎంత ప్రాధాన్యత ఉందన్నది తెలుస్తుంది. బాలయ్యతో పాటు ఇతర కీలక తారాగణమంతా షూటింగ్ లో పాల్గొంటున్నారు. సినిమాలో బాబి డియోల్ విలన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే ఈ నైట్ షెడ్యూల్ లో బాబి పాల్గొం టున్నాడా? లేదా? అన్నది తెలియాలి. ఇక బాలయ్య దర్శకుల హీరో అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వాళ్లు చెప్పింది చేయడమే తన విధిగా భావిస్తారు. దర్శకులకు ఓ విజన్ అంటూ ఉంటుందని భావించి..వాళ్లకి తన వ్యక్తిగత సలహాలు ..సూచనలు లాంటివి ఇవ్వరు. బాలయ్య సక్సస్ లో అత్యంత కీలకమైనది ఈ అంశమే. తాజాగా బాలయ్య నైట్ షెడ్యూల్ లో ఎంతో డెడికేట్ గా పాల్గొంటున్నారని తెలుస్తోంది.

# హీరోయిన్ గా ఒంగోలు అమ్మాయి ఎంట్రీ




టాలీవుడ్ లో తెలుగు అమ్మాయిల జోరు పెరిగిన సంగతి తెలిసిందే. కొత్త అమ్మాయి లకు ఇప్పుడు అవకాశా లు బాగానే కల్పిస్తు న్నారు. ట్యాలెంట్ ఉండి...పాత్రలకు ఇక్కడి బ్యూటీలు సెట్ అవుతారు అనుకుంటే మేకర్స్ మరో ఆలోచన లేకుండా తీసుకుంటున్నారు. పాత పద్దతికి స్వస్తి పలికి కొత్త విధానంలో రిక్రూట్ చేయడంపై తెలుగు అమ్మాయిలు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ట్యాలెంట్ గల వారికి పరిశ్రమ అవకాశాలు కల్పిస్తుందని అంతా నమ్ముతున్నారు. అయితే ఈ రేసులో తెలంగాణ అమ్మాయిలు కంటే ఆంధ్రా అమ్మాయిలే ఎక్కువగా కనిపిస్తున్నారు. విశాఖపట్టణం..విజయవాడ..రాజమండ్రి బ్యూటీలే ఇండస్ట్రీలో ఎక్కువగా తారస పడుతుంటారు. అలాగే హైదరాబాద్ స్థానికత కలిగిన అమ్మాయిలు ఇండస్ట్రీలో అవకాశాల కోసం సీరియస్ గా ప్రయత్నాలు చేస్తున్నారు వారు ఎంతో మంది ఉన్నారు. తాజాగా ఒంగోలు అమ్మాయి కూడా హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తుందన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 'హ్యాపీ ఎండింగ్' అనే చిత్రంలో అపూర్వ రావ్ అనే భామ నటిస్తోంది. నేను తెలుగు అమ్మాయినే అంటూ అమ్మడు తనని తాను పరిచయం చేసుకుంది. ' నేను తెలుగు అమ్మాయినే. సొంతూరు ఒంగోలు. కానీ నాన్న ఉద్యోగ రీత్యా గుజరాత్ వెళ్లిపోయాం. కొన్నాళ్ల పాటు కువైట్ లోనూ ఉన్నాం. అక్కడే నా స్కూలింగ్ అంతా జరిగింది. అటుపై పెద్ద చదువులు పూర్తయిన తర్వాత కొన్నాళ్ల పాటు ఉద్యోగం చేసాను. కానీ ఏవీ నాకు అంతగా సంతృప్తినివ్వలేదు. కళల వైపు ఆసక్తితో సినిమాలవైపు వచ్చాను. సమంత..సాయి పల్లవి.. శ్రీలీల ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకంగా అనిపిస్తుంది. వీళ్లతో కలిసి పనిచే యాలని ఉంది. ఒక మంచి సినిమా ప్రేక్షకుల ముందుకు రావాలి అంటే అలాంటి నటీమణులు ఉండాలి అన్నది నా అభిప్రాయం' అంది.

# టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థలతో విజయ్, అజిత్ లు.!

ఇప్పుడు ఇండియన్ సినిమా అంతా కూడా ఒక్కటిగా మారింది. ఆయా ఇండస్ట్రీలకి చెందిన దర్శకులు హీరోలు ఇతర ఇండస్ట్రీ వారితో కలిసి వర్క్ చేయడం మరింత ఎక్కువ కావడంతో ఇప్పుడు ఇండియన్ సినిమా అంతా ఒక్కటే అన్నట్టుగా మారిపోయింది. అలా మన దగ్గర కూడా కోలీవుడ్ హీరోస్ తో టాలీవుడ్ దర్శకులు నిర్మాతలు అలాగే తమిళ దర్శకుడు మన తెలుగు హీరోస్ తో సినిమాలు చేస్తున్నారు. అలా ఇప్పుడు కోలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్స్ ఇద్దరూ కూడా మన టాలీవుడ్ లో బాగా నిర్మాణ సంస్థలతో సినిమాలు చేస్తున్నట్టుగా ఇపుడు ఆసక్తిగా మారింది. అలాగే థలా అజిత్ కుమార్ తో మన టాలీవుడ్ మోస్ట్ సక్సెస్ ఫుల్ అండ్ భారీ చిత్రాల నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఓ చిత్రాన్ని చేయనున్నారని తెలిసిందే.

ఇక లేటెస్ట్ గా దళపతి విజయ్ తో సెన్సేషనల్ ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు కూడా భారీ చిత్రాన్ని చేస్తున్నట్టుగా ఇప్పుడు వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. దీనితో టాలీవుడ్ లో రెండు బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్ లు తమిళ్ ఇద్దరు బిగ్ స్టార్స్ తో సినిమాలు చేయడం అనేది ఆసక్తిగా మారింది. ఇక వీటిపై అఫీషియల్ క్లారిటీ కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

# అమ్మడి అందాలకు ఎలాంటోడైనా పాగల్ అవ్వాల్సిందే..!



మోడల్ గా కెరీర్ ప్రారంభించి హీరోయిన్ గా మారిన తెలుగు అమ్మాయి సిమ్రన్ చౌదరి 2014లో వచ్చిన హం తుం సినిమాతో తెరంగేట్రం చేసినా 10 ఏళ్లలో ఆరు సినిమాలు మాత్రమే చేసింది. మోడలింగ్ తో పాటు సినిమాల మీద ఆసక్తితో ఈ రంగంలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు హం తుం మొదలు కుని ఈ నగరానికి ఏమైంది, బొంబాత్, చెక్, పాగల్, సెహరి సినిమాల్లో నటించింది. ఈ నగరానికి ఏమైంది, పాగల్ రెండు విశ్వక్ సేన్ సినిమాల్లో నటించి ఆడియన్స్ ని మెప్పించింది సిమ్రన్ చౌదరి. సినిమాల్లో తనకు ఇచ్చిన పాత్రల్లో మెప్పిస్తూ వస్తున్న అమ్మడికి స్టార్ ఛాన్స్ లు మాత్రం రావట్లేదు. ఇక సినిమాల లెక్క ఎలా ఉన్నా సిమ్రన్ సోషల్ మీడియా హంగామా మాత్రం ఒక రేంజ్ లో కొన సాగు తుంది. తన క్రేజీ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని అల రిస్తుంది సిమ్రన్ చౌదరీ. లేటెస్ట్ గా తన లుక్స్ తో మరోసారి అందరినీ అలర్ట్ చేసింది. ఖాకీ కలర్ స్లీవ్ లెస్ డ్రెస్ తో గ్లామర్ డోస్ పెంచేసింది అమ్మడు. తన ఫాలోవర్స్ కు స్పెషల్ ట్రీట్ ఇచ్చేందుకు లేటెస్ట్ ఫోటో షూట్ తో క్రేజీ లుక్స్ తో అలరిస్తుంది సిమ్రన్. తనలోని ఈ హాలిలిట్ యాంగిల్ ఎవరు వాడుకోవట్లేదు కానీ ఇదే క్రేజీ అటెంప్ట్ సినిమాల్లో చేస్తే మాత్రం స్టార్ హీరోయిన్స్ కూడా సైడ్ అయ్యే రేంజ్ కి అమ్మడు వెళ్లడం గ్యారెంటీ. చేస్తున్న సినిమాలు.. సోషల్ మీడియా ఫాలోవర్స్ చాలకుని సైలెంట్ అవుతుంది కానీ అదే సిమ్రన్ రెచ్చిపోవడం మొదలు పెడితే తన తర్వాతే ఎవరైనా అన్న రేంజ్ లో ఉంది. చేసిన సినిమాలు తక్కువే అయినా సిమ్రన్ ని తెలుగు ప్రేక్షకులు అభిమానిస్తున్నారు. అయితే ఆమె సినిమాల వేగం పెంచి మరిన్ని సినిమాలు చేస్తే ఆ క్రేజ్ డబుల్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. మరీ ముఖ్యంగా తనలోని ఈ గ్లామర్ యాంగిల్ సినిమాల్లో ట్రై చేస్తే మాత్రం నెక్స్ట్ బిగ్ స్టార్ అ యినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. మరి సిమ్రన్ కావాలని సినిమాల్లో గ్లామర్ షో వద్దనుకు ంటుందా లేదా అలాంటి ఆఫర్లు రావట్లేదా అన్నది తెలియదు కానీ సిమ్రన్ చౌదరి ఫాం లోకి వచ్చి వరుస సినిమాలు చేయాలని కోరుతున్నారు ఆమె ఫాలోవర్స్.

# మహేష్.. జక్కన్న ప్రాజెక్టు కంటే ముందు ఏం చేయబోతున్నాడంటే..



సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం రిలీజ్ తర్వాత సక్సెస్ సెలబ్రేషన్స్ చూసుకొని ఫ్యామిలీతో కలిసి ఫారిన్ వెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడ కొద్ది రోజుల పాటు ప్రత్యేకంగా ట్రెక్కింగ్ శిక్షణతో పాటు ఫిట్ నెస్ విషయంలో ట్రైనింగ్ తీసుకు ం టున్నారు. నెక్స్ట్ రాజమౌళితో చేయబోయే సినిమాలో తన క్యారెక్టర్ కోసం ప్రత్యేకంగా కసరత్తు చేస్తున్నారు. జక్కన్న సినిమాలో మహేష్ బాబు వరల్డ్ అడ్వాంచర్ ట్రావెలర్ గా ఉండబోతున్న సంగతి తెలిసిందే. దీనికోసం ప్రస్తుతం ఫారిన్ ట్రిప్ అంట. త్వరలో ఫారిన్ నుంచి మహేష్ బాబు ఇండియా తిరిగి రానున్నారంట. తరువాత అతను ఒప్పుకున్నా మూడు యాడ్స్ కి సంబందించిన కమర్షియల్ యాడ్ షూట్ లో పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ యాడ్స్ షూటింగ్ కంప్లీట్ అయిన తర్వాత పూర్తిగా జక్కన్న సినిమాపై ఫోకస్ చేయనున్నారంట. ఈ లోపు రాజమౌళి టీం స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేయడంతో పాటు ప్రీ ప్రొడక్షన్ కోసం ప్రత్యేకంగా వర్క్ షాప్ కూడా స్టార్ట్ చేయబోతున్నారంట. ముం దుగానే తన క్యారెక్టర్ కి సంబం దించి సూపర్ స్టార్ మహేష్ బాబు అవగాహన పెంచుకోవ డంతో పాటు రిహార్సల్స్ కూడా మొదలు పెట్టనున్నారంట. ఈ సిని మాలో హాలీవుడ్ యాక్టర్ ని మహేష్ బాబుకి జోడీగా తీసుకోబోతున్నారని తెలుస్తోంది. అలాగే దీపికా పదుకునేని ఓ కీలక పాత్ర కోసం సంప్రదిస్తున్నారంటూ ప్రచారం జరుగుతోంది. అమెజాన్ ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఈ మూవీ కథ నడవనున్న నేపథ్యంలో హాలీవుడ్ కి చెందిన చాలా మంది యాక్టర్స్ ఈ చిత్రంలో నటిస్తారం ట. త్వరలో రాజమౌళి నుంచి ఈ మూవీకి సంబంధించి అన్ని వివరాలు బయటకి వచ్చే అవకాశం ఉంది. జక్కన్న సినిమా తర్వాత మహేష్ బాబు పాన్ ఇండియా స్టార్ అయి పో తాడు. తరువాత కమర్షియల్ సిని మాలు, డాన్స్ లు చేయడం కుద రదు. స్టోరీలు అన్ని కూడా లార్జర్ దెన్ లైఫ్ అనే విధంగా ఉంటాయి. దానిని దృష్టిలో ఉంచుకొని త్రివిక్రమ్ తో గుంటూరు కారం మూవీ పక్కా కమర్షియల్ ఫార్మాట్ లో డాన్స్ లు, మాస్ బీట్స్, కామెడీ, యాక్షన్ ఎంటర్టైనర్ గా చేసినట్లు తెలుస్తోంది.

# పవన్ నుంచి మరో రీరిలీజ్.?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ఇప్పుడు పలు చిత్రాలు చేస్తున్న సంగతి తెలిసిందే. వాటిలో పవన్ నటిస్తున్న భారీ చిత్రం "ఓజి" రిలీజ్ పై టాక్ వచ్చి మరోసారి పవన్ పేరు వైరల్ గా మారింది. అయితే దీనితో పాటుగా పవన్ నటించిన చిత్రాల్లో ఓ సినిమా రీ రిలీజ్ కోసం లేటెస్ట్ బజ్ ఇంకోటి వైరల్ గా మారింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అలాగే మాస్ దర్శకుడు పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో వచ్చిన రెండో చిత్రం "కెమెరామెన్ గంగతో రాంబాబు" సినిమా రీ రిలీజ్ అంటూ ఓ టాక్ ఇప్పుడు మొదలైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 8 లేదా 9న ఈ చిత్రం థియేటర్స్ లోకి వస్తుంది అని కొన్ని రూమర్స్ ఇప్పుడు మొదలయ్యాయి. అయితే గతంలో కూడా కొన్ని వార్తలు వచ్చాయి కానీ ఈసారి మాత్రం ఈ చిత్రం రీ రిలీజ్ కి వచ్చే పాజిబులిటీ ఉన్నట్టుగా వినిపిస్తుంది. మరి దీనిపై అఫీషియల్ క్లారిటీ రావాల్సి ఉంది. మరి ఈ చిత్రంలో తమన్నా హీరోయిన్ గా నటించగా మణిశర్మ సంగీతం అందించారు. అలాగే ఓజి నిర్మాత డీవీవీ దానయ్యనే ఈ చిత్రాన్ని కూడా నిర్మాణం వహించారు.

# ఫిబ్రవరి బాక్సాఫీస్.. ఎలా ఉండబోతోందంటే..

జనవరిలో సంక్రాంతి సినిమాలు ఆడియన్స్ ను అలరించాయి. ఆ సీజన్ లో టాలీవుడ్ నుంచి ఏకంగా 4 టాప్ సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వాటిలో హనుమాన్ బ్లాక్ బస్టర్ హిట్ నిలవగా.. మిగతా మూడు చిత్రాలు మిక్స్ డ్ టాక్ సంపాదిం చుకున్నాయి. హను మాన్, గుంటూ రు కారం చిత్రాలు రూ. 200 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేశాయి. దాదాపు మూడు వారాలు గడుస్తున్నా హనుమాన్ సినిమా జోరు ఏ మాత్రం తగ్గడం లేదు. ఇక సంక్రాంతి సినిమాల సందడి కాస్త తగ్గడంతో ఫిబ్రవరి చిత్రాల కోసం ఎదురు చూస్తున్నారు సినీ ఆడియన్స్. ఫిబ్రవరిలో తెలుగు, తమిళ, హిందీ, హాలీవుడ్ తో కలుపుకుని ఏకంగా 15 సినిమాలు ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నాయి. చిన్న, భారీ బడ్జెట్ తో తెరకెక్కిన పది తెలుగు చిత్రాలు.. ప్రేక్షకుల ముందుకు రాను న్నాయి. తొలి



వారం రిలీజ్ అయ్యే సినిమాల్లో చెప్పుకోదగ్గ మూవీ ఏద న్నా ఉందంటే అంబాజీపేట మ్యారే జీ బ్యాండ్ ఒక్కటే. సుహాస్, శివాని జంటగా దుష్యంత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఫిబ్రవరి 2న విడుదల కానుంది. సుహాస్ మంచి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రావడం, ఈ సినిమా ట్రైలర్, సాంగ్స్ మెప్పించడంతో దీనిపై మంచి అంచనాలే ఉన్నాయి. అదే రోజు గేమ్, బూట్ కట్ బాలరాజు, హ్యాపీ ఎండింగ్ వంటి సినిమాలు కూడా విడుదల కానున్నాయి. ఇక రెండో వారం లిస్టులో క్రేజీ సినిమాలు ఉన్నాయి. జీవా ప్రధాన పాత్రలో వస్తున్న.. వైఎస్ జగన్ యాత్ర 2 ఫిబ్రవరి 8వ తేదీన విడుదల కాబోతుంది. అలాగే మాస్ మహా రాజా హీరోగా నటించిన ఈగల్ మూవీ ఫిబ్రవరి 9వ తేదీన రిలీజ్ కానుంది. ఈ రెండు సినిమాలపై ఇప్పటికే భారీ బజ్ క్రియేట్ అ యింది.

ఇక ఐశ్వర్య ధనుష్ డైరెక్షన్ లో రజనీకాంత్ నటించిన లాల్ సలామ్ కూడా ఫిబ్ర వరి 9వ తేదీనే విడుదల కానుం ది. ఇక ఫిబ్రవరి 16న మెగా హీరో వరుణ్ తేజ్ ఆపరేషన్ వాలెంటైన్ చిత్రం రిలీజ్ కానుంది. భారీ బడ్జెట్ తో ఈ చిత్రం రూపొందింది. హీరో సందీప్ కిషన్ నటించిన ఊరు పేరు భైరవకోన కూడా అదే రోజు విడుదల కానుంది. చివరి వారంలో సంతోష్ శోభన్ జోరుగా హుషారుగా షికారు పోదామా, రాజ్ తరుణ్ తిరగబడరా స్వామి సినిమాలు థియేటర్స్ కు వస్తు న్నాయి. మరి ఈ చిత్రాల్లో ఏ సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకుంటుందనేది చూడాలి.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

SNEHA CLUB

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS – 23 YEARS CELEBRATIONS

**BENEFITS**

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

**Schedule of Interest Rates on Fixed & R.D.Accounts**

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme

Your valuable money is Double in 7 Years

Minimum 10,000/- and above

SPS

సంవత్సరానికి 11.00% వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

రూ. 1,00,000/- రూ. 11,000/-

రూ. 5,00,000/- రూ. 55.000/-

రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675

తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016

తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.

E-mail:snehamacsltd@gmail.com



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.